

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**స్టాక్ మార్కెట్‌ను నిలబెట్టిన చంద్రబాబు**



3


## పాలకులం కాదు...

# సేవకులం

**చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు: చంద్రబాబు**

- జగన్ వల్ల దెబ్బతినని వర్గం, వ్యవస్థ లేదు
- పాలకుడు ఎలా ఉండకూడదో చెప్పేందుకు జగనే తార్కాణం
- ఎన్నికల్లో ఓడించడం వేరు, ఇక నువ్వు వద్దేవద్దని తిరస్కరించటం వేరు
- కూటమి కార్యకర్తలు, నాయకుల సమష్టి కృషి వల్లే ఈ ఘన విజయం
- ఎన్డీఏలోనే ఉన్నాం, ఉంటాం

2



## మూడోసారి ప్రధానిగా 9న మోదీ

# ప్రమాణస్వీకారం



- ఎన్డీయే నేతగా మోదీని ఏకగ్రీవంగా ఎన్నిక
- రేపు బీజేపీ పార్లమెంటరీ పార్టీ, ఎన్డీయే నేతల సమావేశాలు
- అదే రోజు రాష్ట్రపతితో కూటమి ఎంపీల భేటి

3

**పొలిటికల్ పెన్‌కౌంటర్**



జగన్ సృష్టించిన ఐదేళ్ల విధ్వంసక శకం -చరిత్ర పుటల్లోకి వెళ్లిపోయింది. ప్రజలిచ్చిన పెను తీర్పు నియంత భవితకు ఉరిగా మారితే, రొమ్ము విరుచుకున్న వైకాపాలు.. నిశ్శబ్ద విప్లవం దెబ్బకు మాజీలై ముఖాలు వేలాడేశారు. ఐదేళ్ల వెలుగులు ఆవిరవ్వడంతో.. సందడిగా ఉండాల్సిన తాడేపల్లి శ్మశాన వైరాగ్యాన్ని తలపిస్తోంది.

ఉలుకులేదు పలుకులేదు
యేమైనడు.. మన జగ్గడు!
ఎదురు దెబ్బ తగలగానె
మాయమయ్యె మారీచుడు!!

దప్పుకొట్టు మంత్రులంత
మిగిలిపోయె.. మాజీలుగ
కాలమెంత కఠినమాయె
నలిపేసెను.. నిర్దయగా!!

చెబుతున్నా.. విన్నారా
జలగభక్త మూఢులారా!
పద్దారుగ.. మిడిసిపాటు
తప్పలేదు భంగపాటు!?

కూటమితో కుదురుకుంది
రాష్ట్రమెంత గడసరి!
వైసీపీ నియంతలకు
ప్రజా తీర్పె పెద్ద ఉరి!!

-మహాదేవ

## అహంకారం తలకెక్కితే ఇంతే!

- 151 సీట్లు 11 అయ్యాయి
- ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించాలి
- జనానికి జవాబుదారీగా ఉండాలి
- విజయం సాధించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు లోకేష్ సూచన



- వివరాలు 6 లో..

**విలువైన మా భాగస్వాములను కలిశాం: మోదీ**

10

ఎన్డీఏ కూటమి నాయకుడిగా
**మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం**
- చంద్రబాబు

8



## ఓటమిపై ఆత్మవిమర్శ మాని

# ప్రజలపై నిందలా?

**జగన్ తీరుపై టీడీపీ నేత నిమ్మల ధ్వజం**

- జగన్ చెప్పిల్లే ఏపీ ఫలితాలను చూసి దేశం ఆశ్చర్యపోయింది
- జగన్ దుర్మార్గపు పాలనను ప్రజలు కూకటి వేళ్లతో పెకిలించారు
- ఎన్నో చేసినా ప్రజలు మోసం చేశారన్న వైసీపీ సోషల్ మీడియా ప్రచారం హేయం

9

బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టంగట్టిన ప్రజ..

## జగన్‌పై జనం దాడి!

5

## కీలక ఫైళ్లు కదిలించొద్దు

- రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆదేశాలు
- భూముల కేటాయింపు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు, బదిలీలు నిలిపేయండి

8

## తాడేపల్లి సిట్ ఆఫీసు సీజ్

- ఒక్క కాగితం కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టం

10

## డిప్యుటేషన్ అధికారులను రిలీవ్ చేయొద్దు

- సెలవులు కూడా ఇవ్వొద్దని ప్రభుత్వ ఆదేశాలు
- నిర్ణయం తీసుకునేది కొత్త ప్రభుత్వమే
- సజ్జల, మరో 20 మంది సలహాదారులు రాజీనామా

10

## ఎస్పీ జాషువాకి పట్టాభి రిటర్న్ గిఫ్ట్

- వైరల్ అవుతున్న టీడీపీ నేత వీడియో సందేశం

9

## పాలకులం కాదు...

# సేవకులం

### చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు: చంద్రబాబు

- జగన్ వల్ల దెబ్బతినని వర్గం, వ్యవస్థ లేదు
- పాలకుడు ఎలా ఉండకూడదో చెప్పేందుకు జగనే తార్కాణం
- ఎన్నికల్లో ఓడించడం వేరు, ఇక నువ్వు వద్దేవద్దని తిరస్కరించటం వేరు
- కూటమి కార్యకర్తలు, నాయకుల సమష్టి కృషి వల్లే ఈ ఘన విజయం
- ఎన్డీఏలోనే ఉన్నాం, ఉంటాం



అమరావతి (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ- జనసేన-బీజేపీ కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు అన్నారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి అనే మా పిలుపునకు ప్రజలు అనూహ్య మద్దతిచ్చారన్నారు. కూటమి నేతలు, కార్యకర్తల సమష్టి కృషి వల్లే ఈ విజయం దక్కిందన్నారు. ప్రజలు ఇచ్చింది అధికారం మాత్రమే కాదని...ఇది ఒక ఉన్నతమైన బాధ్యత అని స్పష్టం చేశారు. ఫలితాలు వెలువడిన అనంతరం మొదటి సారి ఉండవల్లిలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ...నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో వైసీపీ లాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు.. అన్ని రంగాలు, ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ జగన్ నిర్వీర్యం చేశారని విమర్శించారు. మా ధ్యేయం ఒక్కటే ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలబడాలి. ఎన్ని త్యాగాలైనా చేసైనా భవిష్యత్ తరాల కోసం ముందుకెళ్లానుకుని నిర్ణయించుకున్నాం. నేను ఇప్పటికి 10 ఎన్నికలు చూశాను...ఎన్నో సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు వెళ్లాం. భూమ్మీద ఎవరూ శాశ్వతం కాదు...దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. సరైన పంథా లేని పార్టీలు ఎన్నో కనుమరుగయ్యాయి. ఈ తీర్పుతో రాష్ట్రంలో అందిరికీ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ లభించిందని చంద్రబాబు అన్నారు.

### కసిగా వచ్చి ఓట్లేశారు

ఇంతటి చారిత్రాత్మక ఎన్నికలు నా జీవితంలో చూడలేదు. ఈ ఎన్నికల్లో ఎక్కడో విదేశాల్లో ఉండే వ్యక్తులు లక్షలు ఖర్చు పెట్టుకని వచ్చి మరీ ఓటు వేశారు. పక్క రాష్ట్రాలకు పొట్టకూటి కోసం వెళ్లిన వారు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారు. ప్రజల నిబద్ధతను ఎలా అభినందించాలో, ఎలా వర్ణించాలో అర్థం కావడం లేదు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల కంటే టీడీపీ చరిత్రలో, అసలు ఏపీ చరిత్రలోనే ఈ విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. టీడీపీ స్థాపించినప్పుడు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో 200 సీట్లు వచ్చాయి. 1994లో ప్రతిపక్షానికి కొన్ని చోట్ల డిపాజిట్ కూడా రాలేదు. వాటన్నింటినీ కూడా ఇప్పుడు అధిగమించి నేడు ఇంతటి విజయం చేకూరడానికి కారణం గత ఐదేళ్లలో ప్రజలు అనుభవించిన బాధలే. ఐదేళ్లుగా ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారు. బతకడంపై ఆశలు కోల్పోయారు. దాంతో ఒక కసితో భారీగా తరలివచ్చి వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేశారు. ఈ ఎన్నికల్లో కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. ఇందులో టీడీపీకి 45.60 శాతం, వైసీపీకి 39.37 శాతం ఓట్లు వచ్చాయి. ఎప్పుడూ లేనంతగా 95 వేల మెజారిటీ టీడీపీ అభ్యర్థులకు వచ్చింది. గతంలో కుప్పం, సిద్ధిపేట మెజారిటీల్లో పోటీ పడేవి. కానీ ఇప్పుడు గాజువాక, భీమిలి, మంగళగిరిలో 90 వేల మెజారిటీ దాటాయని చంద్రబాబు చెప్పారు.

### మా కార్యకర్తలను హింసించారు

అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనాన్ని ప్రజలు క్షమించరనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. ప్రజలు చెప్పిన గుణపాఠం ప్రస్తుత పాలకులకు మాత్రమే కాదు...అవినీతి, అహంకారంతో ముందుకు వెళ్లే విధ్వంసకారులకు ఎప్పుడైనా ఇదే జరగుతుంది...ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నా. మా కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కంటినిండా నిద్రలేని పరిస్థితులు చూశారు. మనిషిని హింసిస్తూ, ప్రాణంతో బతకాలంటే జై జగన్ అనమంటే జై తెలుగుదేశం, జై చంద్రబాబు అని నినదించిన చంద్రయ్య లాంటి వారి త్యాగాలు ఈ విజయం వెనుక ఉన్నాయి. ఆ త్యాగాల ఫలితమే ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలిగాం. మీడియా కూడా ఐదేళ్లు గా ఎన్నో ఇబ్బందులు పడింది. కోర్టుల చుట్టూ తిప్పిన ఇబ్బందులు, సీఐడీ ఆఫీసుల చుట్టూ తిప్పిన ఘటనలు తలచుకుంటే సిగ్గుతో తలదించుకోవాల్సిన దుస్థితి. పవన్ కళ్యాణ్ ను కూడా స్వేచ్ఛగా ఉండనివ్వలేదు. విశాఖ పర్యటనకు వెళ్తే నగరంలోకి రాకుండా ఆంక్షలు విధిస్తున్నట్లు చెప్పారు. కేసులు పెడితే ఎందుకు కేసు పెట్టావని అడిగితే సమాధానం చెప్పకుండా అరెస్టు చేసి తర్వాత వివరాలు చెప్తామంటూ పోలీసులు నిరంకుశంగా వ్యవహరించారని చంద్రబాబు విమర్శించారు.

### పాలకులం కాదు.. సేవకులం

ప్రజలు మాకు ఇచ్చింది అధికారం అనుకోవడం లేదు...బాధ్యతగా తీసుకుంటున్నాం. పాలకులం కాదు..సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడుతున్నాం. సూపర్-6, ప్రజాగళం మేనిఫెస్టో ప్రజల్లోకి బాగా వెళ్లాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి కూటమికి బీజం వేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. బీజేపీ కూడా కూటమిలో భాగమైంది...మూడు పార్టీలు ఎక్కువ తక్కువ అని లేకుండా, భేషజాలు లేకుండా పని చేశాయి. కేంద్ర నాయకత్వంతో కలిసి గట్టిగా పని చేశాం. 5 ఏళ్ల జగన్ పాలనలో 30 ఏళ్లకు సరిపడా విధ్వంసం జరిగింది. అప్పులు ఎంత చేశారో తెలీదు. సహజ సంపదలైన ఇసుక, మైన్స్, గనులు అన్నింటినీ ఇష్టానుసారంగా దోచేశారు. బోరుబావులు ఇంకిపోతాయని తెలిసి కూడా పొలాల పక్కన ఇసుకను తవ్వేశారు. ప్రాణభయంతో రైతులు మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది. గాడితప్పిన వ్యవస్థలను పునరుద్ధరిస్తాం. 1999 నుండి విద్యుత్ రంగంలో మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యుత్ అందించాం. కానీ ఈ ప్రభుత్వంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. విద్యుత్ రంగంపై అప్పులు తెచ్చి వాటినీ దుర్వినియోగం చేశారు. విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టారని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### నా ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు

అసెంబ్లీలో నన్ను, నా కుటుంబ సభ్యులను అవమానించారు. నా జీవితంలో ఎప్పుడూ అంతలా బాధపడలేదు. నాపై బాంబు దాడి జరిగినా వీరోచితంగా ఎదుర్కొన్నా తప్ప భయపడలేదు. కౌరవసభలో ఉండనని ఆ నాడు చెప్పాను...అది చెప్పడానికి కూడా కనీసం అసెంబ్లీలో నాకు మైకు ఇవ్వలేదు. గౌరవ సభగా మార్చిన తర్వాతే సభకు వస్తానని చెప్పాను. ఆ నాడు నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు నేను ఎప్పుడూ కుంగిపోలేదు...గెలిచినప్పుడు ఎగిరిపడలేదు. ఓడిపోయినప్పుడు బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషించాం. గెలిపించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించాము. మేము ఎప్పుడూ ప్రజల పక్షానే ఉన్నాం. నా మాటను, గౌరవాన్ని నిలబెట్టిన ప్రజల రుణం తీర్చుకుని ప్రజల ఆశల మేరకు పని చేస్తాం. నేడు ఓట్లు వేసిన ప్రజలు....రేపు కూడా సహకరించాలని కోరుతున్నా. ప్రజల సహకారం, భాగస్వామ్యంతో పాలన సాగిస్తామని చంద్రబాబు అన్నారు.

### దేశంలోనే జగన్ పాలన ఒక కేస్ స్టడీ

కూటమి విజయంపై భాగస్వామ్య పక్షాలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతున్నా. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ప్రధాని మోదీ, కేంద్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నా. మూడు పార్టీలు తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి కార్యకర్త, నాయకుడు బ్రహ్మాండంగా పని చేశారు. మా విజయం మూడు పార్టీల కార్యకర్తల సమష్టి కృషి. పాలకుడు ఎలా ఉండకూడదో...ఎలాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడో జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ. పాలకులంటే ఎలా ఉండాలో చాలా మంది పని చేశారు...పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ చేసి చూపించాడు. ఎన్నికల్లో చాలా సందర్భాల్లో...చాలా మందిని ప్రజలు ఓడించారు. కానీ జగన్ విషయంలో ఇక నువ్వు వద్దే వద్దు అని ప్రజలు బలమైన తీర్పును ఇచ్చారు. నేడు ఎన్డీఏ మీటింగ్ కోసం ఢిల్లీ వెళుతున్నాను. మేము ఎన్డీఏతోనే ఉన్నాం, ఉంటామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## చంద్రబాబును కలిసిన సీఎస్, డీజీపీ

అమరావతి: ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని బుధవారం ఉండవల్లి నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) జవహర్‌రెడ్డి, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. మరికొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.





## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతా: రేవంత్



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారన్నారు. అయితే ఈ అంశంపై పార్టీలో చర్చించాక చంద్రబాబుతో మాట్లాడతామన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా చట్టబద్ధతతో కూడుకున్న హామీ అని వెల్లడించారు. తాను కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకే నడుచుకుంటానని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగా రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని గతంలోనే చెప్పానని గుర్తుచేశారు.

### 'ఆంధ్రప్రదేశ్ సీఎం' అంటూ
## చంద్రబాబుకు మహేష్ అభినందనలు

అమరావతి: సార్వత్రిక ఎన్నికల ఫలితాల పట్ల టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మరోసారి మహత్తర విజయం సాధించారంటూ నరేంద్ర మోదీకి మహేష్‌బాబు శుభాభినందనలు తెలియజేశారు. శక్తిమంతమైన, ఉజ్వలమైన భారతదేశాన్ని నిర్మించడంలో మీ విజయ పరంపరను కొనసాగిస్తారని ఆశిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రిగా ఘనవిజయం సాధించిన చంద్రబాబుకి హృదయపూర్వక అభినందనలు. అభివృద్ధి, సంక్షేమం వెల్లివిరిసేలా మీ పదవీ కాలం విజయవంతం కావాలని కోరుకుంటున్నానంటూ చంద్రబాబును ఉద్దేశించి మరో ట్వీట్ చేశారు.



పవన్ కల్యాణ్...మీఅద్భుత విజయానికి అభినందనలు. ప్రజలు మీపై ఉంచిన నమ్మకం, విధేయతకు మీ విజయమే నిదర్శనం. ప్రజాసేవ దిశగా మీ కలలు సాకారం కావాలని,మీపదవీ కాలం విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తున్నానంటూ మహేష్‌బాబు ఎక్స్‌లో స్పందించారు.

## చారిత్రాత్మక విజయం సాధించారు

*చంద్రబాబుకి జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు*



అమరావతి: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ విజయంపై సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. అఖండ విజయం సాధించినందుకు చంద్రబాబు మావయ్యకి అభినందనలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ప్రియమైన చంద్రబాబు మామయ్యకి... ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించినందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు సాధించిన ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను. అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేష్‌కి, మూడోసారి విజయం సాధించిన బాలకృష్ణ బాబాయికి, ఎంపీలుగా గెలిచిన పురందేశ్వరి అత్తకి, మతుకుమిల్లి శ్రీభరత్‌కు నా శుభాకాంక్షలు" అంటూ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

### పవన్‌కల్యాణ్‌కు కూడా..

మరో ట్వీట్‌లో జనసేనాని పవన్‌కల్యాణ్‌కు కూడా ఎన్టీఆర్ శుభాభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన పవన్ కల్యాణ్‌కు కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు.

## కల్యాణ్ రామ్ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏకూటమి అఖండ విజయం సాధించటంపై దివంగత నందమూరి హరికృష్ణ తనయుడు, సినీ నటుడు కల్యాణ్ రామ్ ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపాడు. చరిత్రలో నిలిచిపోయే ఘన విజయాన్ని సాధించిన నారా చంద్రబాబు నాయుడు మావయ్యకి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానంటూ కల్యాణ్‌రామ్ బుధవారం ట్వీట్ చేశాడు. మీ కృషి,పట్టుదల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుని కచ్చితంగా మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నాను. వరుసగా మూడవసారి హిందూపురం ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన



నందమూరి బాలకృష్ణ బాబాయ్‌కి శుభాకాంక్షలు.అలాగే భారీ మెజారిటీతో గెలుపొందిన నారా లోకేష్,శ్రీభరత్, అత్తయ్య దగ్గుబాటి పురందేశ్వరికి శుభాకాంక్షలు అని కల్యాణ్ రామ్ పేర్కొన్నాడు.

## 9న మూడోసారి ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం

- ఎన్డీయే నేతగా మోదీని ఏకగ్రీవంగా ఎన్నిక
- రేపు బీజేపీ పార్లమెంటరీ పార్టీ, ఎన్డీయే నేతల సమావేశాలు
- అదే రోజు రాష్ట్రపతితో కూటమి ఎంపీల భేటి

ఢిల్లీ: కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో వరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టేందుకు నరేంద్రమోదీ సిద్ధమవుతున్నారు. ఆయన ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 9వ తేదీన మోదీ ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది.ఈ వేడుకకు ఎన్డీయే కూటమి నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. మంగళవారం నాటి ఫలితాల్లో ఎన్డీయే కూటమికి స్పష్టమైన ఆధిక్యం రావడంతో ప్రభుత్వ ఏర్పాటుకు కార్యాచరణ మొదలుపెట్టింది. ఇప్పటికే ప్రధాని మోదీ నివాసంలో కేంద్ర కేబినెట్ చివరిసారిగా భేటీ అయి, ప్రస్తుత లోక్‌సభ రద్దుకు సిఫార్సు చేసింది. బుధవారం సాయంత్రం ఎన్డీయే భాగస్వామ్య పక్ష నేతల కీలక సమావేశం జరిగింది. ఇందులో కూటమి నేతలు మోదీని ఎన్డీయే పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, తెదేపా అధినేత చంద్రబాబు, నీతీశ్‌కుమార్(జేడీయూ), ఏక్‌నాథ్ శిందే (శివసేన), హెచ్. డి.కుమారస్వామి (జేడీఎస్), చిరాగ్ పాసవాన్ (ఎల్‌జేపీ-ఆర్‌వీ),జితన్‌రామ్ మాంఝీ (హెచ్ఏఎం), పవన్ కల్యాణ్ (జనసేన), సునీల్ తట్కరె (ఎన్సీపీ), అనుప్రియ పటేల్ - ఏడీ(ఎస్), జయంత్ చౌదరి (ఆర్ఎల్డీ), ప్రఫుల్ పటేల్ (ఎన్సీపీ), ప్రమోద్ బోరో (యూపీపీఎల్), అతుల్ బోరా (ఏజీపీ), ఇంద్ర హంగ్ సుబ్బ (ఎస్‌కేఎం), సుదేష్ మహతో(ఏజేఎస్‌యూ) తదితరులు సమావేశానికి హాజరయ్యారు. "మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 110కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారు. చాలా సుదీర్ఘ విరామం... దాదాపు 8 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నాము. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా... దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది" అని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు.

శుక్రవారం భాజపా పార్లమెంటరీ పార్టీ భేటీ కానుంది. వెనువెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపులపై చర్చ జరిగే అవకాశం ఉంది. అనంతరం కూటమి ఎంపీలతో సమావేశం జరుగుతుంది. అనంతరం



ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ ఎన్డీయే కొత్త ఎంపీలతో కలిసి మోదీ.. రాష్ట్రపతిని కలవనున్నారు.

### మోదీ రాజీనామా

కేబినెట్ సమావేశం అనంతరం ప్రధాని మోదీ తన మంత్రిమండలితో కలిసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు రాజీనామా లేఖను సమర్పించారు. ప్రధాని రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి... కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు పదవుల్లో కొనసాగాలని మోదీ టీమ్‌ను కోరారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో భాజపా 240 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత 89 స్థానాలతో కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా నిలిచింది. మొత్తంగా ఎన్డీయే కూటమికి 298 స్థానాలు, ఇండియా కూటమికి 288 సీట్లు దక్కాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ మార్కు (212)ను ఎన్డీయే దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నద్ధమవుతోంది.

## స్టాక్ మార్కెట్‌ను నిలబెట్టిన చంద్రబాబు

ముంబై: లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి మ్యాజిగ్ ఫిగర్ దక్కకపోవడంతో మంగళవారం తీవ్ర నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఫుల్ జోష్ నింపారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ఎన్డీఏతో కలిసి నిబద్ధతతో పయనిస్తామని, బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామంటూ బుధవారం ఉదయం చంద్రబాబు చేసిన కీలక ప్రకటనతో స్టాక్ మార్కెట్ సూచీలు పరుగులు పెట్టాయి. ఉదయం సెషన్‌లో స్వల్ప లాభాలతో ఆరంభమైన మార్కెట్లు..చంద్రబాబు వ్యాఖ్యాలతో ఒక్కసారిగా భారీ లాభాల బాటపట్టాయి. ర్యాలీ కొనసాగుతూ సాయంత్రం 3గంటల సమయానికి దేశీయ ఈక్విటీ సూచీలు 3 శాతానికిపైగా వృద్ధి చెందాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 2,318పాయింట్లు (3.22 శాతం) శాతం బలపడి 74,3971.88 వద్ద నిలబడింది. ఇక నిఫ్టీ-50 సూచీ 770 పాయింట్లు (3.52 శాతం) మేర లాభపడి 22,655.40 వద్ద ట్రేడ్ అయింది.

### మంగళవారం 'మహా పతనం'

కాగా మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సింగిల్‌గా మ్యాజిగ్ ఫిగర్ దక్కకపోవడంతో పలు ఊహాగానాలు వెలువడ్డాయి. దీంతో



స్టాక్ మార్కెట్లు షేక్ అయ్యాయి. ప్రధాన సూచీలు గత నాలుగేళ్లలోనే అత్యధిక పతనాన్ని చవిచూశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 4,390 పాయింట్లు నష్టపోయింది. ఇంట్రాడేలో ఒకానొక దశలో 6,234 పాయింట్లు పతనమై 70,000 స్థాయికి కూడా పతనమయింది. దీంతో మంగళవారం మదుపర్లు ఏకంగా రూ.31 లక్షల కోట్ల మేర నష్టపోయారు.

## కూటమి విజయం పట్ల డాక్టర్ వేమూరి హర్షం

**చంద్రబాబు, లోకేష్‌లకు శుభాకాంక్షలు**

అమరావతి (చైతన్యరథం): ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అఖండ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి గెలుపు కోసం విదేశాల నుంచి ప్రవాసాంధ్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు లక్షలాదిగా తరలివచ్చారు. ముఖ్యంగా టీడీపీకి మద్దతుగా ఎన్నారై టీడీపీ నేతలు, సానుభూతిపరులు భారీ సంఖ్యలో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని వచ్చి మరీ ఓటేసి కూటమి విజయంలో తమ వంతు పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే కూటమి అఖండ విజయంపై ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు 'డాక్టర్ రవి వేమూరి' స్పందించారు. కూటమి విజయం పట్ల డాక్టర్ వేమూరి హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, జనసేనాని పవన్ కల్యాణ్



కు, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు, కూటమి నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్లుగా టీడీపీ గెలుపు కోసం ఎన్నారైలు పడిన కష్టం వృథా కాలేదని, ఈ అఖండ విజయంలో ఎన్నారైల పాత్ర మరువలేనిదని చెప్పారు. కూటమి గెలుపు కోసం ఎన్నారైలు పడిన కష్టం ఫలించిందని అన్నారు. టీడీపీ ఎన్నారై నేతలు రాధా కృష్ణ రవి, బుచ్చి రాం ప్రసాద్, సాగర్ దొడ్డపనేని, డీవీ రావు, మల్లిక్ మేదరమెట్ల, శేషుబాబు, రాజ శేఖర్ చప్పిడిలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

కూటమి గెలుపు కోసం కష్టపడిన వారందరి పేర్లు రాసే ఆస్కారం లేనందున వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు చెప్పారు. టీడీపీ కూటమి విజయాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నారైలు రాత్రంతా ఒక పండుగలాగా జరుపుకున్నారని తెలిపారు. అమరావతి రాజధాని, పోలవరం, నవ్యాంధ్ర పునర్నిర్మాణంలో ఎన్నారైల మద్దతు కూటమి ప్రభుత్వానికి ఎల్లపుడూ ఉంటుందని చెప్పారు. ఏపీ డెవలప్మెంట్ కోసం ఎన్నారైలు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని అన్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# సంకల్ప సేవకుడు!

[illegible]

## మాటకు మాట

ప్రజలు తీసుకున్న నిర్ణయాన్ని
మేం స్వాగతిస్తున్నాం: మాజీ మంత్రి కాకాణి గోవర్థన్ రెడ్డి





[illegible]

# శిథిలాంధ్రలో చంద్రోదయం

[illegible]

-నీరుకొండ ప్రసాద్

[illegible]

చైతన్యరథం

## కూటమి విజయం..

## 55 లక్షల ఓట్లు!

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం - భారతీయ జనతా పార్టీ- జనసేన కూటమి ఏర్పాటుపట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎందుకంతగా కలవరపడ్డారో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పాలకపక్షం వైసీపీపై కూటమి 54,41,610 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందటం జగన్‌రెడ్డి భయానికి అర్థంపట్టింది. ఈ ఎన్నికల్లో మొత్తం 3,33,40,333 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1,86,51,314 ఓట్లతో కూటమి 55.94 శాతం ఓట్లను తన ఖాతాలో వేసుకుంది. అధికార వైసీపీ 39.62 శాతం వాటాతో 1,32,09,704 ఓట్లను దక్కించుకుంది. అధికార వైసీపీకంటే 16.32 శాతం ఓట్లను అధికంగా పొంది కూటమి ప్రభంజనాన్ని సృష్టించింది. ఈ సునామిలో వైసీపీ 20 జిల్లాల్లో కనీసం ఒక్కొక్క సీటూ గెలవలేకపోయింది. రాయలసీమలో ముఖ్యంగా జగన్‌రెడ్డి సొంత కడప జిల్లాలో కూడా కూటమి దెబ్బకు వైసీపీ బెంబేలెత్తింది.

ఈ ఎన్నికల్లో ఓట్లపరంగా వైసీపీపై కూటమి సాధించిన భారీ ఆధిక్యత వైసీపీ ఎదుర్కోనున్న రాజకీయ సవాళ్లకు అద్దం పడుతుందని.. ఈ పరిస్థితి నుంచి జగన్‌రెడ్డి పార్టీ కోలుకొని నిలబడటం కష్టమని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ కారణంగానే.. మంగళవారం ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన ఓటమికి రాష్ట్ర ప్రజలను నిందించేలా మాట్లాడారని విశ్లేషకులు అంటున్నారు. ఓటమి కారణాలను సమీక్షించుకునే బదులు వివిధ వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేసినా ఎన్నికల్లో వారు వైసీపీని ఆదరించకపోవడంపై ప్రజలను ఆక్షేపిస్తూ జగన్‌రెడ్డి మాట్లాడటం సరైందికాదని వారి అభిప్రాయం. 2019 ఎన్నికల్లో వైసీపీ తెదేపాపై 34 లక్షల ఓట్ల ఆధిపత్యంతో గెలవగా.. 2014 ఎన్నికల్లో తెదేపా వైసీపీని 8 లక్షల ఓట్ల మెజార్టీతో ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

### బాబు నాయకత్వానికి, కూటమి దక్షతకు పట్టంగట్టిన ప్రజ..

# జగన్‌పై జనం దాడి!

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌ను విపక్షంగా చూడ్డానికీ జనం ఇష్టపడలేదనడానికి అద్దంపట్టే తీర్పు. ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనలో శిథిలమైన రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే గట్టెక్కించగలదని భావించి ప్రజలిచ్చిన తీర్పు. మోసపోయిన పేదలిచ్చిన తీర్పు. భవిత కోసం యువతిచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలిచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు, మానాలు కాపాడుకోవడానికి సకల జనులిచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు, ప్రజలిచ్చిన తీర్పు. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టంగట్టిన తీర్పు. దోపిడీ దుద్దుపై, మద్యం పీపాలపై, కసాయి మూకలపై ప్రజా విజయం -ఈ చారిత్రక తీర్పు.

**2014-19** మధ్య చంద్రబాబు పాలనలో అన్ని వర్గాలు, ప్రాంతాలు లబ్ధిపొందాయి. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం సమపాళ్లలో సాధ్యమైంది. ప్రజాస్వామ్యయుత పాలన నడిచింది. 2019-24 మధ్య జగన్ పాలన చంద్రబాబు పాలనకు పూర్తి విరుద్ధమైంది. ప్రజలు.. విధ్వంసక పాలనను అనుభవ పూర్వకంగా అర్థం చేసుకున్నారు. జగన్‌ను గెలిపించి మోసపోయామని బాధపడుతున్న సమయంలో -అక్రమ కేసులతో చంద్రబాబును అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో నిర్బంధించాడు జగన్. భువనమ్మను శాసనసభలో అవమానపర్చడాన్ని ప్రజలు భరించలేకపోయారు. యువత భవిత కాంక్షిస్తూ లోకేష్ తలపెట్టిన ప్రజాగళాన్ని అడ్డుకోవడంపైనా ప్రజలు తిరగబడ్డారు. పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిత్వహననానికి పాల్పడటాన్నీ జీర్ణించుకోలేకపోయారు. ఇవన్నీ వైసీపీపట్ల ప్రజల్లో రగిలిన కోపాగ్నికి కారణమైంది. అదే సమయంలో పవన్‌కళ్యాణ్, నరేంద్రమోదీ, చంద్రబాబు.. జతకట్టిన కూటమి అగ్నికి ఆజ్యంపోసింది. ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. అంతిమ నిర్ణేతలు ప్రజలేగాని -నిర్బంధాలు, దోపిడీ దుద్దు, మద్యం పీపాలుకాదని ఎన్నికలు రుజువు చేశాయి.

ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఇదే అతిపెద్ద ప్రజా తీర్పు. జగన్‌ను విపక్షంగా చూడ్డానికీ జనం ఇష్టపడలేదనడానికి అద్దంపట్టే తీర్పు. ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనలో శిథిలమైన రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే గట్టెక్కించగలదని భావించి ప్రజలిచ్చిన తీర్పు. మోసపోయిన పేదలిచ్చిన తీర్పు. భవిత కోసం యువతిచ్చిన తీర్పు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలిచ్చిన తీర్పు. తమ ఆస్తులు, ప్రాణాలు, మానాలు కాపాడుకోవడానికి సకల జనులిచ్చిన తీర్పు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావులు, ప్రజలిచ్చిన తీర్పు. నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వాలకు ప్రజలు పట్టంగట్టిన తీర్పు. దోపిడీ దుద్దుపై, మద్యం పీపాలపై, కసాయి మూకలపై ప్రజా విజయం -ఈ చారిత్రక తీర్పు.

వర్తమాన గెలుపునుంచి అందే అధికారం చంద్రబాబుకు పూలబాట కాదు. రూ.13 లక్షల కోట్లు అప్పుతో ఏడాదికి రూ.50 వేల కోట్ల వడ్డీ, అసలు వాయిదాల చెల్లింపు భారం మోయాల్సి వుంది. వివిధ వర్గాలకు జగన్ పెట్టిన బకాయిలు రూ.2 లక్షల కోట్లు చెల్లించాల్సివుంది. మేనిఫెస్టో హామీలు అమలు చేయాల్సివుంది. పోలవరం పూర్తి చేసి.. నదులు అనుసంధానించాల్సివుంది. అమరావతి నిర్మాణంతో సంపద సృష్టించాల్సివుంది. నీలి మీడియా, జగన్ మాఫియా దుష్ప్రచారాలు, దాడులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ విజయంతో

**గురజాల మాల్యాద్రి**
జాతీయ అధికార ప్రతినిధి

కూటమి శ్రేణులు నమ్రత పెంచుకుని ప్రజాభిమానాన్ని పెంచుకోవాలి. దౌర్జన్యాలకు దూరంగా ఉంటూనే.. వైకాపా కసాయి మూకలు దాడులను మాత్రం తిప్పికొట్టాలి. 2004లో చంద్రబాబు గెలిచివుంటే నేడు ప్రతి జిల్లా కేంద్రం మరో సైబరాబాద్ అయ్యుండేది. 2019లో గెలిచివుంటే.. నేటికి 175 నియోజకవర్గ కేంద్రాలు ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రాలుగా విరాజిల్లేవి. గతాన్ని ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందంటే.. భవిష్యత్‌ను గుర్తుపెట్టుకోడానికి. అంటే, 2029లోనూ కూటమి అధికారం చేపట్టగలిగితేనే.. జగనాసుర విధ్వంసంవల్ల రాష్ట్రానికి కలిగిన నష్టాన్ని అధిగమించే అవకాశముంటుంది. చంద్రన్న బాటే సరైందని, చంద్రన్న నాయకత్వమే విశ్వసనీయమైందని ప్రజలు రుజువు చేశారు. జగన్‌రెడ్డి దోపిడీ పాలన, దౌర్జన్యకాండ స్వల్పకాలమేగాని దీర్ఘకాలం కాదని చరిత్ర రుజువు చేయబోతున్నది.

క్లాసు, మాసూ ఒక్కటై బందిపోట్ల ముఠాను చిత్తుచిత్తుగా ఓడించాయి. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు జగన్. విషపూరిత మద్యంపోసి 35 లక్షలమంది పేదల ఆరోగ్యాలను పాడు చేశాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదల అసైన్‌మెంట్ భూములు 10 లక్షల ఎకరాలు కొల్లగొటాడు. లక్ష కోట్ల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించాడు. అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా, నిరుద్యోగభృతి, పండుగ కానుకలాంటి వంద టీడీపీ సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. గంజా, డ్రగ్స్ మాఫియాతో లక్షలాది యువతను నిర్వీర్యం చేశాడు. ఇసుక మాఫియాతో 125 వృత్తులు, వ్యాపారాల్ని దెబ్బతీసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టాడు. డ్వాక్రా, అంగన్‌వాడీ, ఆశా వర్కర్‌లను నయవంచన చేశాడు. ఉద్యోగులు, పింఛన్‌దారులు దాచుకున్న సొమ్ము కాజేశాడు. రూ.13 వేల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని దివాళా తీయించాడు. 30 వేలమంది యువతుల అక్రమ రవాణాకు కారకుడయ్యాడు. పంచాయతీలు, మున్సిపాలిటీల నిధులు రూ.12 వేల కోట్లు దారిమళ్లించి స్థానిక పాలనను నిర్వీర్యం చేశాడు. పోలవరాన్ని గండికొట్టి నదుల అనుసంధానాన్ని నాశనం చేసి కరువు కోరలకు ప్రజల్ని బలిపెట్టాడు. విశాఖ భూకబ్జాల కోసం అమరావతిపై నిందలు మోపి ఉద్యోగాలు, సంపద సృష్టించే రాజధాని లేకుండా చేశాడు.

ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం మాఫియాగా మారి రూ.10 లక్షల కోట్లు విలువగల ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టారు. ప్రయివేట్ ఆస్తుల్ని, భూముల్ని కబ్జా చేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. ప్రశ్నించిన పౌరుల్ని, మీడియాను, మేధావుల్ని, ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో తోయించాడు. చిన్నాన్న హంతకుల్ని కూడా కాపాడే దుర్మార్గ స్థితికి దిగజారాడు. వ్యవస్థల్ని విధ్వంసం చేశాడు. జగన్‌రెడ్డి నేరాలు, ఘోరాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి కుల, మత, ప్రాంతీయ విద్వేషాల్ని రెచ్చగొట్టాడు. దేవాలయాలపై దాడులు తారాస్థాయికి పెంచాడు. చర్చిలు, మసీదులు, దేవాలయ భూములు సైతం కబ్జా చేశారు.

పదిచ్చి వంద గుంజుకొన్న వైనాన్ని పేదలు అర్థం చేసుకున్నారు. స్వార్థ రాజకీయానికి 30మంది పింఛన్‌దారుల ప్రాణాలు ఫణంపెట్టి శవ రాజకీయానికి పాల్పడ్డాడు. సానుభూతి కోసం గులకరాయి దాడి కథ నడిపి బీసీ మైనరు బిడ్డను 45 రోజులు జైలు పాల్జేశాడు. కోడికత్తి డ్రామాతో దళిత యువకుణ్ణి 5 ఏళ్లపాటు జైల్లో మగ్గబెట్టాడు. పేదల్ని ఇలా కాల్చుకుతిని పేదల మనిషిగా కపట ప్రేమ ఒలకబోశాడు. పేదల ద్రోహి జగన్ అని, పేదల పెన్నిధి చంద్రన్నని పేదలు గుర్తించి వైకాపాకు తగిన శాస్తి చేశారు. జగన్ నమ్మకద్రోహాన్ని గుర్తించి ఎన్నికల్లో తగిన శాస్తి చేశారు.

గుంతలమయమైన రోడ్లకు తట్టెడు మట్టి వేయలేదు. విద్యుత్ వ్యవస్థను నీరుగార్చి విద్యుత్ ఛార్జీల బాదుడు బాదారు. కరెంటు కోతలు పెట్టి పరిశ్రమలు, వ్యాపారాల్ని దెబ్బకొట్టాడు. కమిషన్ల కోసం కక్షలతో పరిశ్రమలపై దాడులుచేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. మెగా డీయస్సీ, జాబ్ క్యాలెండర్‌పై మాటతప్పి మడమ తిప్పాడు. ఎయిడెడ్ కళాశాలలను నాశనం చేశారు. నిరుద్యోగం 24శాతానికి పెంచాడు. తన దోపిడీ కోసం అన్ని వర్గాల్ని, అన్ని ప్రాంతాల్ని మినహాయింపు లేకుండా దోచుకున్నాడు. రాజ్యాంగబద్ధపాలన కాకుండా నియంతలా టెర్రరిజం నడిపాడు. అందుకే రాష్ట్ర చరిత్రలో ప్రతిపక్ష నాయకత్వ హోదా కోల్పోయింది జగన్ ఒక్కడే!



# ప్రవాసాంధ్రులు పోరాటయోధులు

**- వారి సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది**

**- టీడీపీకి ఓటేసిన ఎన్ఆర్ఐలకు కోమటి జయరాం కృతజ్ఞతలు**

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశంపార్టీకి ఓటేసిన ప్రవాసాంధ్రులందరికీ టీడీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ కోమటి జయరాం ధన్యవాదాలు తెలియజేశారు. సొంత గడ్డపై మమకారంతో దేశ, విదేశాల నుంచి వచ్చి కూటమికి ఓటేశారని ఒక ప్రకటనలో జయరాం కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి కూటమిని గెలిపించారు. ప్రవాసాంధ్రులు గొప్ప పోరాటయోధులు. వారి త్యాగనిరతి వెలకట్టలేనిది. కూటమి విజయంలో ప్రవాసాంధ్రులు అందించిన సహకారం మరువలేనిది. తెలుగుదేశంపార్టీ అఖండ విజయంలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావటం సంతోషదాయకం.టీడీపీ గెలుపు కోసం ప్రవాసాంధ్రులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివి. పలువురు ఎన్ఆర్ఐలు జీతాన్నిసైతం వదులుకుని రెండు, మూడు నెలల ముందే సొంతూళ్లకు వచ్చి ఎన్డీఏ కూటమికి గెలుపు కోసం కృషిచేశారు. వారి రుణం తీర్చు కోలేది. పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు అండగా నిలబడుతున్నారు. ప్రవాసాంధ్రుల సంక్షేమానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంది. మీరు ఆశించిన విధంగా ఏపీని అభివృద్ధిలో దేశంలోనే అగ్రపథంలో నిలబెడతాం. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పూర్తిచేస్తాం. ఏపీ జీవనాడి పోలవరం కల సాకారం చేస్తాం. రాష్ట్రాభివృద్ధిలో ప్రవాసాంధ్రులుకూడా భాగస్వాములు కావాలి. పెట్టుబడులు పెట్టండి. కంపెనీలు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జయరాం పిలుపు ఇచ్చారు.

# అహంకారం తలకెక్కితే ఇంతే!







- 151 సీట్లు 11 అయ్యాయి
- ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించాలి
- జనానికి జవాబుదారీగా ఉండాలి
- విజయం సాధించిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు లోకేష్ సూచన

అమరావతి(చైతన్యరథం): ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించి నిరంతరం వారికి అందుబాటులో ఉండాలని ఎన్డీఏ కూటమి తరఫున గెలుపొందిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. పదవి వచ్చిందనే అహంకారంతో విర్రవీగరాదన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుధవారం ఉండవల్లిలోని నివాసంలో లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి కూటమి విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రం మొత్తం మంగళగిరి వైపు చూసేలా భారీ మెజారిటీతో అద్భుత విజయం సాధించినందుకు లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. విజయానికి దోహదపడిన కారణాలను నేతలతో లోకేశ్ పంచుకున్నారు. ఘన విజయం సాధించిన అందరినీ లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అద్భుతంగా పోరాడి గెలిచామంటూ అభినందనలు తెలియజేశారు. ప్రజలు మనపై గురుతర బాధ్యత పెట్టారన్నారు.

ప్రజల నమ్మకాన్ని కాపాడాలి. అహంకారం నెత్తికెక్కి ప్రవర్తిస్తే 151 సీట్లు 11 అయ్యా యి. గెలుపొందిన ప్రతీ ఎంపీ, ఎమ్మెల్యే ప్రజలకు జవాబుదారీగా ఉండాలని లోకేశ్ వారికి సూచించారు. పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన ముఖ్యమైన అంశా లపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. ప్రధానంగా ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మంచినీటి సమస్య, కర్నూలు లాంటి జిల్లాల్లో వలసల నివారణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూటమిపై ఉంచిన నమ్మ కాన్ని నిలుపుకోవాలన్నారు. ఈ మేరకు గెలుపొందిన వారందరూ కష్టపడి పని చేసి పార్టీలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు లోకేశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. లోకేశ్‌ను కలిసిక వారిలో పల్లా శ్రీనివాసరావు, అనగాని సత్య ప్రసాద్, పితాని పత్యనారాయణ, నిమ్మల రామా నాయుడు, ఆరిమిల్లి రాధాకృష్ణ, భాష్యం ప్రవీణ్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, మాగుంట శ్రీనివాసులురెడ్డి, అయితాబత్తుల ఆనందరావు, గద్దె రామ్మోహన్‌రావు, లావు శ్రీకృష్ణదేవరాయలు, ధూళిపాళ్ల నరేంద్ర, యార్లగడ్డ వెంకట్రావు, కేశినేని చిన్ని, వంశీ కృష్ణ యాదవ్, సుందరపు విజయకుమార్, కొలికపూడి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పశ్చిమ గోదావరి జిల్లా నేతలు తోట సీతామహాలక్ష్మి, మంతెన శివరామరాజు, నెల్లూరు జిల్లాకు చెందిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఆమె భర్త పనబాక కృష్ణయ్య, పిఠాపురం నాయకుడు ఎస్‌వీఎస్ఎస్ వర్మ, తదితరులున్నారు.



















# లోకేష్‌ను కలిసిన మంగళగిరి నేతలు, ప్రజలు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అఖండ విజయంతో మూడు పార్టీల నేతల్లో ఉత్సాహం మిన్నంటుతోంది. అభిమానులు స్వీట్లు పంచుకుంటూ సంతోషాన్ని పంచుకుంటున్నారు. 39ఏళ్ల తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ ఘన విజయం సాధించడంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై అభినందల వర్షం కురుస్తోంది. భారీ మెజారిటీతో గెలిపించుకున్న నారా లోకేష్‌ను కలిసేందుకు మంగళగిరి నియోజకవర్గం ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీ సంఖ్యలో ఉండవల్లి నివాసానికి తరలివచ్చారు. తమ అభిమాన నేత లోకేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ ఆప్యాయంగా పేరు పెట్టి మరీ పిలుస్తూ కష్టపడి పనిచేసినందుకు అభినందించిన లోకేష్, వారితో కలిసి ఫోటోలు దిగారు.

















లోకేష్‌కు అభినందనలు తెలుపుతున్న బీదా రవిచంద్రయాదవ్












ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో పాల్గొన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు.







### ఎన్డీఏ కూటమి నాయకుడిగా మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం - చంద్రబాబు

అమరావతి: ఢిల్లీలో ఎన్డీఏ సమావేశం అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సమావేశం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో దేశ ప్రజల తీర్పును అనుసరించి, ఎన్డీఏ కూటమి నాయకుడిగా నరేంద్రమోదీని భాగస్వామ్య పక్షాల నేతలందరం కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వెల్లడించారు. మోదీ సమర్థ నాయకత్వంలో మన దేశం అభివృద్ధి పథంలో పయనించేలా, తద్వారా ప్రపంచానికే మార్గదర్శిలా ఎదిగేలా తామంతా కృషి చేస్తామని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ మేరకు చంద్రబాబు ఎన్డీఏ భేటీ ఫొటోలను కూడా పంచుకున్నారు.



ఢిల్లీలో బుధవారం కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు.

# కీలక ఫైళ్లు కదిలించొద్దు

- రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆదేశాలు
- భూముల కేటాయింపు, కాంట్రాక్టర్లకు చెల్లింపులు, బదిలీలు నిలిపేయండి

అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వం మారుతున్నందున రెవెన్యూశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. కీలకమైన ఫైళ్లను ప్రాసెస్ చేయొద్దని స్పష్టం చేసింది. రెవెన్యూశాఖ పరిధిలోని కాంట్రాక్టర్లకు నిధుల విడుదల, భూకేటాయింపులు, అధికారుల బదిలీ ఫైళ్లను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చింది. రెవెన్యూ మంత్రి పేషీలోని రికార్డులు, ఫైళ్లను జాగ్రత్త పరచాలని ఆదేశించారు. కీలక ఫైళ్లను ప్రాసెస్ చేయొద్దని రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేశారు.

### సైబర్ క్రైమ్ పోలీసుల ఆధీనంలో ఈ-ఆఫీస్

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఐటీ శాఖ ఆధ్వర్యంలో నడిచే ఈ-ఆఫీస్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. తాళం వేసి లాగిన్ ఐడీలు క్లోజ్ చేశారు. సీఎం కార్యాలయానికి చెందిన ఫైళ్లు ఈ-ఆఫీస్ నుంచి మాయం చేస్తున్నారని డీజీపీకి ఫిర్యాదు అందటంతో వెంటనే సైబర్ క్రైమ్, ఇతర పోలీస్ టీమ్‌లు రంగంలోకి దిగారు. వారం రోజుల నుంచి జరిగిన ఫైళ్ల కదలికలను పోలీసులు తనిఖీ చేశారు. ఉద్యోగుల కంప్యూటర్‌లు, ల్యాప్‌ట్యాప్‌లు,ఇతర ఉపకరణాలను తనిఖీ చేశారు. ఐటీ విభాగంలోని కంప్యూటర్‌ల నుంచి డేటా తస్కరణకు, డిలీట్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో అధికారుల తనిఖీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఉద్యోగుల నుంచి పెన్‌డ్రైవ్‌లు, డేటా హార్డ్ డ్రైవ్‌లను స్వాధీనం చేసుకున్నారు. సర్వర్‌ల్లో డేటా డిలీట్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని ఆరోపణలు రావడంతో పోలీసులు తనిఖీలు చేశారని ఐటీ శాఖ ఉన్నతాధికారులు తెలిపారు.

కొన్ని శాఖల అధికారులు ఫైళ్లు చించి వేస్తున్నారని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ హేమచంద్రారెడ్డి.. మంగళవారం ఫైళ్లను ముక్కలు ముక్కలుగా చింపేశారనే ఆరోపణలు వచ్చాయి. జగన్ ప్రభుత్వ హయాంలో చేసిన తప్పుల నుంచి కాపాడుకునేందుకే ఫైళ్లు చింపివేస్తూ, మాయం చేస్తున్నారని కూటమి శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో అధికారులకు భయం పట్టుకుందన్నారు.తప్పులు బయటపడతాయనివారికి తెలుసని, అందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడుతున్నారు.

### పేషీలు స్వాధీనం

సచివాలయంలోని మంత్రుల ఛాంబర్లను సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ) స్వాధీనం చేసుకుంటోంది. మంత్రులు, సలహాదారుల పేషీల నుండి నేమ్ బోర్డులను జీఏడీ సిబ్బంది తొలగించారు. మంత్రుల పేషీల్లోని కంప్యూటర్లు, ఫర్నిచర్ వివరాలను నమోదు చేసుకుని, తమ వద్ద ఉన్న జాబితాలోని లెక్కల వివరాలతో సరిపోల్చుకుంటున్నారు. వ్యక్తిగత సామగ్రి తరలించే సమయంలో బిల్లులు తనిఖీ చేస్తున్నారు.



# ఓటమిపై ఆత్మవిమర్శ మాని ప్రజలపై నిందలా?

## జగన్ తీరుపై టీడీపీ నేత నిమ్మల ధ్వజం

- జగన్ చెప్పిట్లే ఏపీ ఫలితాలను చూసి దేశం ఆశ్చర్యపోయింది
- జగన్ దుర్మార్గపు పాలనను ప్రజలు కూకటి వేళ్లతో పెకిలించారు
- ఎన్నో చేసినా ప్రజలు మోసం చేశారన్న వైసీపీ సోషల్ మీడియా ప్రచారం హేయం



అమరావతి(చైతన్యరథం): ప్రజలే తనను మోసం చేశారంటూ జగన్ రెడ్డి మాట్లాడటం కంటే సిగ్గుమాలిన, హేయమైన చర్య ఇంకోకటి లేదని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజా తీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా ప్రజలపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటన్నారు. జగన్ అరాచక, నిరంకుశ, నియంతృత్వ పాలనను కూకటి వేళ్లతో ప్రజలు పెకిలించారన్నారు. జగన్ చెప్పిట్లే ఏపీ ఫలితాలు చూసి దేశం ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు.. 5 కోట్ల ఆంధ్రుల విజయమని పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నిమ్మల మాట్లాడుతూ నీతిలేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డే అన్నారు. అమ్మఒడి ఇచిన అమ్మలు, పింఛన్లు తీసుకున్న అవ్వాతాతలు మోసం చేశారనడం దారుణం. గత ఎన్నికల ముందు జగన్ హామీ ఇచ్చినట్లుగా ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రత్యేకహోదా సాధించలేదు, సీపీఎస్ రద్దు చేయలేదు, జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదు, అందుకే ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను జగన్ రెడ్డి మోసం చేసినందుకే ఈ తీర్పు ఇచ్చారు. ఆ వర్గాల ప్రజల హత్యలు, వారిపై అత్యాచారాలు, అరాచకాలు జరుగుతున్నా జగన్ రెడ్డి నోరు మెదపనందుకే ఈ దుష్ట పాలనను ప్రజలు ఓట్లతో అధఃపాతాళానికి తొక్కేశారు. రాజధాని పేరుతో మూడుముక్కలాటాడి రాజధానికి ఒక్క ఇటుకరాయి కూడా వేయకుండా, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకే జగన్ రెడ్డిని ఘోరంగా ఓడించారు. ఏపీకి జీవనాడిగా మారే పోలవరాన్ని గోదావరిలో ముంచినందుకే వైసీపీని ప్రజలు పాతిపెట్టారు. పాలకులు అనే వాళ్లు యజమానులు కాదు సేవకులు అనే వాస్తవాన్ని మరిచిపోయి జగన్ రెడ్డి ఒక హిట్లర్, ముసోలిని, ముషారఫ్‌లను మించిన నిరంకుశ, నియంతృత్వ పాలనను సాగించాడు. అందుకే ప్రజాగ్రహంలో జగన్ రెడ్డి కొట్టుకుపోయాడు. మళ్లీ ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సిగ్గుమాలిన చర్య. ప్రజలు విజ్ఞతతో ఓట్లు వేస్తే ఆ విజ్ఞతను ప్రశ్నించేలా, నిందలు వేసేలా మాట్లాడటం దారుణం. తన తప్పిదాలు, తన చేతగాని తనాన్ని ప్రజలమీద నెడుతున్న ఏకైక ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి. మేనిఫెస్టో 99 శాతం అమలు చేశానని పదే పదే అబద్ధం చెబితే అది నిజం కాబోదని జగన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని నిమ్మల హితవు పలికారు.

### అన్నీ అబద్ధాలే

జగన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు ఏం చెప్పాడు... వచ్చాక ఏం చేశాడు? 25 మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తా అన్నాడు.. రాజ్యసభతో కలిసి మొత్తం 31 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేక హోదాను సాధించలేదు. వారంలో సీపీఎస్ రద్దు అన్నాడు ఆ హామీనే తుంగలో తొక్కాడు. ప్రతి సంవత్సరం డీఎస్సీ, మెగా డీఎస్సీ అన్నాడు ఒక్కసారి కూడా ఇవ్వలేదు. ప్రతి జనవరి జాబ్ క్యాలెండర్ అన్నాడు. ఐదు జనవరులు పూర్తయినా ఒక్క జాబ్ క్యాలెండర్ లేదు. పోలవరాన్ని 2020 జూన్‌కు పూర్తి చేస్తామని ఒకసారి, 2021 ఆగస్టుకు పూర్తి చేస్తానని మరోసారి, 2022 డిసెంబర్ అని మరోసారి మాట మారుస్తూ పోయి పోలవరాన్ని ఎలా ముంచారో ప్రజలందరికీ తెలుసు. ప్రతి పక్ష నాయకుడిగా అమరావతిని స్వాగతిస్తున్నానని అంగీకరించి, అప్పుడు రాజధానికి 30 వేల ఎకరాలుండాలని చెప్పిన జగన్ రాజధానికి ఒక్క ఇటుక వేయక పోగా 3 ముక్కల ఆట ఆడి అమరావతిని ధ్వంసం చేశాడు. అధికారంలోకి వచ్చిన వారంలో ప్రజా వేదికను కూల్చి రాష్ట్రంలో విధ్వంస పాలన ప్రారంభించాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం చంద్రబాబు అమలు చేసిన 138 సంక్షేమ పథకాలు రద్దుచేశాడు. సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి దోచుకున్నాడు. అన్న క్యాంటీన్‌లను రద్దు చేసి పేదల పొట్టకొట్టాడు. పెళ్లికానుక రద్దుచేసి ఆడబిడ్డలకు అన్యాయం చేశాడు. మద్యపాన నిషేధం అని చెప్పి, మద్యం వ్యాపారాన్ని సొంతం చేసుకుని కల్తీ, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు. ఏపీలో మైన్స్‌ను, సహజ వనరులను కొల్లగొట్టారు. విలువలైన ప్రభుత్వ భూములను కొట్టేశారు, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి దోచుకున్నారు. వ్యక్తుల ఆస్తులను కొల్లగొట్టడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు వచ్చారు. రోడ్లు అధ్వానంగా ఉన్నా కనీసం గుంతలు కూడా పూడ్చలేదని నిమ్మల దుయ్యబట్టారు.

### దళితద్రోహి జగన్

నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపారు. టీడీపీ హయాంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే... జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత 24 శాతానికి తగ్గించాడు. వైసీపీ ఐదేళ్ల పాలనలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, శిరోముండన ఘటనలు లెక్కలేనన్ని జరిగితే కనీసం నోరు విప్పక పోగా.. దళిత బిడ్డను చంపి శవాన్ని డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని వెనకేసువచ్చాడు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడు. దళితులకోసం చంద్రబాబు అమలు చేసిన 27 సంక్షేమ పథకాలు రద్దు చేశాడు. రాజధానికోసం రైతులు భూములు ఇచ్చిన మహిళా రైతులను బూట్ల కాళ్లతో తన్నించాడు. ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్త పన్ను ఇలా పన్నులతో జనాన్ని దోచుకున్నాడు. 12,900 గ్రామ పంచాయతీలను సంక్షోభంలోకి నెట్టాడు. కేద్రం ఇచ్చిన నిదులు దారి మళ్లించి సర్పంచ్‌లను భిక్షాటన చేసే స్థితికి తీసుకు వచ్చాడు. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన నిధులు తప్పించి వైసీపీ ప్రభుత్వం ఒక్కరూపాయి సాయం కూడా చేయలేదు. పక్క రాష్ట్రాల్లో కేంద్రం ఇచ్చిన వెయ్యికి నాలుగు వేల నుండి ఐదు వేల వరకు ఇచ్చి ఆ రాష్ట్రాల్లో కోవిడ్ సమయంలో ప్రజలను ఆదుకున్నారు. ఇక్కడేమో కేంద్రం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇవ్వలేదు. వైసీపీ పాలనలో వరి రైతులు, ఆక్వా రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటించాల్సిన దుస్థితి నెలకొందని నిమ్మల అన్నారు.

### దోచుకోవడానికే రాజకీయాల్లోకి

జగన్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చింది డబ్బులు కూడబెట్టుకోవడానికే తప్పించి, ప్రజలకు సేవ చేయడానికి కాదు. 2004 ఎన్నికల్లో జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్‌లో జూబ్లీహిల్స్‌లో చిన్న ఇల్లు, రెండు లక్షల బ్యాంక్ బ్యాలెన్స్ అని చూపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల కోట్లు ఎలా వచ్చాయి? తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి దోచుకున్నాడు. 2019లో కూడా జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత శ్యాండ్, ల్యాండ్, మైన్స్, వైన్స్‌తో ఎక్కడికి అక్కడ ఆదాయాన్ని పంచుకుని దోచుకున్నారు. రాష్ట్రాన్ని భాగాలుగా విభజించి దోచుకోవడానికి విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డిలాంటి నాయకులను పెట్టుకున్నాడు. అందుకే ప్రజలు వైసీపీకి ఘోర ఓటమిని ఇచ్చారు. ఐదేళ్లు అబద్ధాలను నమ్ముకున్న ఈ జగన్ రెడ్డి ఎన్నికల్లో దారుణ పరాజయం తరువాత కూడా అబద్ధాలే మాట్లాడారు. ఎవరైనా కొనఊపిరితో ఉన్నప్పుడు నిజమే చెబుతారు. జగన్ ఊపిరి పోతున్నా నిజం మాట్లాడలేకపోతున్నాడు. ఘోర ఓటమిపై ఆత్మ పరిశీలన చేసుకోకుండా ప్రజల మీద నిందలు వేయడం, ప్రజలపై అక్కసు వెళ్లగక్కడం చాలా హేయమైన చర్య. నేను బటన్ నొక్కుతున్నా.. మీరు కూడా బటన్ నొక్కమంటే ... ఈ ఐదేళ్ల అరాచక, కక్షపూరిత, నిరంకుశ, నియంతృత్వ అవినీతి పాలనకు సరైన బటన్ నొక్కి జగన్‌ను అధఃపాతాళానికి తొక్కి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. ఇప్పటికైనా జగన్ నియంతృత్వ, నిరంకుశ పోకడలు విడనాడి ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలని నిమ్మల హితవు పలికారు.

### ప్రజాతీర్పును కించపరచడమే

ఈవీఎంల తీర్పుపై వైసీపీ నేతల మాటలు ప్రజల తీర్పును కించపరచడమే. ప్రజలు చాలా కసితో ఓట్లు వేశారు. 1983లో టీడీపీ ఆవిర్భవించినప్పుడు కూడా లేని ప్రభంజనం 2024లో కనిపించింది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంత చెత్తగా పరిపాలించిన ముఖ్యమంత్రి ఎవరూ లేరని ప్రజలు తీర్పుతోనే అర్థం అవుతోంది. ఐదేళ్లపాటు తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి జగన్‌రెడ్డి అడుగు బయటపెట్టలేదు. శాసనసభ్యులెవరికీ జగన్‌రెడ్డిని కలవడానికి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదు. ఒకవేళ జగన్ ప్యాలెస్ దాటి అడుగు బయటపెడితే పరదాల చాటున, పోలీసుల భద్రతతో వచ్చిన పరిస్థితి. అభివృద్ధి సంక్షేమం మీద జగన్ రెడ్డి ఒక్కరోజు కూడా దృష్టి పెట్టలేదు. జగన్ ధ్యాసంతా ఇసుకలో, మందులో, మట్టిలో ఎలా దోచుకోవాలన దానిపైనే. అందుకే ప్రజలు ఇంత విస్పష్టమైన తీర్పు ఇచ్చారు. నాయకుడు ఎప్పుడూ ప్రజలతో మమేకం కావాలి. ప్రజల సమస్యల సమస్యలను పట్టించుకోవాలి. ప్రజల్లో ఉండాలి. దాన్ని జగన్‌రెడ్డి మరిచాడని నిమ్మల దుయ్యబట్టారు.

---

# ఎస్పీ జాషువాకి పట్టాభి రిటర్న్ గిఫ్ట్

## వైరల్ అవుతున్న టీడీపీ నేత వీడియో సందేశం

విజయవాడ (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 సీట్లు సాధించి ఘోర ఓటమి చవిచూసింది. ఈ ఫలితాలతో వైసీపీకి కొమ్ముకాసిన అధికారుల్లో భయం మొదలైంది. టీడీపీ అధినేత చంద్రబాబుతో పాటు పలు కీలక నేతలపై అక్రమ కేసులు పెట్టించిన వైసీపీ ముఖ్య నేతలు కొంతమంది విదేశాలకు వెళ్తున్నారు. 2023లో కృష్ణా జిల్లా ఎస్పీగా పనిచేసిన జాషువా... తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్‌పై అక్రమ కేసులు బనాయించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఆనాడు తనపై అక్రమ కేసులు నమోదు చేయడమే కాకుండా... థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్పీని కలిసి సత్కరించేందుకు బుధవారం పట్టాభిరామ్ ఎస్పీ జాషువా ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన లేకపోవడంతో ఎస్పీ ఇంటిలోని కుర్చీలో పూలబొకెను పెట్టి, శాలువాతో సత్కరించి ఎస్పీకి తన వీడియో సందేశాన్ని పంపించారు. ఎస్పీ జాషువాకి రాబోయే రోజుల్లో రిటర్న్ గిఫ్ట్ ఖచ్చితంగా ఇస్తామని ఈ సందర్భంగా పట్టాభి ఆ వీడియోలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం. వీడియో సందేశంలో పట్టాభిరామ్ మాట్లాడిన మాటలు యథాతథంగా...





'నన్ను అక్రమంగా నిర్బంధించి రాచ మర్యాదలు చేసిన అప్పటి కృష్ణ జిల్లా ఎస్పీ జాషువా గారిని మర్యాదపూర్వకంగా కలిసేందుకు రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ, తెలుగుయువత అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ, సీనియర్ బీసీ నాయకులు కాపు మల్లిఖార్జున యాదవ్ , తెలుగుయువత నాయకుడు బుడిపిటి సురేష్ తో కలిసి వెళ్ళాను. 20 ఫిబ్రవరి 2023న కృష్ణా జిల్లా తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఒక అక్రమకేసులో తనను నిర్బంధించి పోలీస్ స్టేషన్‌లో అర్ధరాత్రి కరెంటు తీసేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి రాచమర్యాదలు చేసిన అప్పటి కృష్ణ జిల్లా ఎస్పీ జాషువా గారిని వారిని కలిసేందుకు ఈరోజు (బుధవారం) ఆయన ఏడున్నర ఎకరాల విలాసవంతమైన అతిథి గృహానికి వెళ్ళాను. జాషువా గారి ఇటువంటి రాచ మర్యాదల సేవలకు బాగా మెచ్చి గతంలో పుంగనూరు పూడింగ్ గారు చిత్తూరు జిల్లా పోస్టింగ్ వేయించుకోగా ఆ కుట్రలు తెలిసి ఎలక్షన్ కమిషన్ విధుల నుండి తప్పించగా ప్రస్తుతం విజయవాడ సమీపంలోని తన ఏడున్నర ఎకరాల్లో ఉన్నటువంటి విలాసవంతమైన అతిథి గృహంలో ఉన్నారని తెలుసుకుని వారికి పుష్పగుచ్ఛం షాలువాతో సత్కారం చేయాలని అక్కడకు వెళ్ళగా నిన్న (మంగళవారం) ఫలితాలు వెలువడిన దగ్గర నుండి ఆయన సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అదృశ్యమయ్యారని తెలిసింది. వారి అతిథి గృహంలోనే ఒక కుర్చీలో పుష్ప గుచ్చెం మరియు షాలువాను ఉంచి వీడియో ద్వారా నా సందేశాన్ని ఎస్పీ గారి సెల్ ఫోన్ కు పంపించాను.' అని టీడీపీ నేత పట్టాభిరామ్ వెల్లడించారు.

# డిప్యుటేషన్ అధికారులను రిలీవ్ చేయొద్దు

- సెలవులు కూడా ఇవ్వొద్దని ప్రభుత్వం ఆదేశాలు
- నిర్ణయం తీసుకునేది కొత్త ప్రభుత్వమే
- సజ్జల, మరో 20 మంది సలహాదారులు రాజీనామా

అమరావతి: రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం రానున్న దృష్ట్యా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల్లో పలువురు ఇప్పటికే తమను రిలీవ్ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారిలో కొందరు అధికారులపై గతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణకు వెళ్లేందుకు కొందరు కీలక శాఖల అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఉన్నతాధికారులు ఎవరికీ సెలవులు ఇవ్వకూడదని, రిలీవ్ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. సెలవుపై వెళ్తానంటూ టీటీడీ ఈవో ధర్మారెడ్డి చేసిన దరఖాస్తును ప్రభుత్వం తిరస్కరించింది. మాతృ సంస్థకు వెళ్తానని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ, ఏపీ నుంచి రిలీవ్ చేయాలని గనులశాఖ ఎండీ వెంకటరెడ్డి, మాతృశాఖకు పంపాలని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీ నుంచి రిలీవ్ చేయాలని కోరిన ఏపీఎఫ్ఎస్ఎల్ ఎండీ మధుసూదన్ రెడ్డి, పరిశ్రమలశాఖ కమిషనర్ రాజేశ్వర్‌రెడ్డి, తెలంగాణకు వెళ్తానని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులపై కొత్త ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

## సజ్జల రాజీనామా



అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో పలువురు ప్రభుత్వ సలహాదారులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. జగన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డితో సహా 20 మందికి పైగా సలహాదారులు తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లుగా సీఎస్ జవహర్‌రెడ్డికి బుధవారం లేఖలు పంపారు. జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ ఇప్పటికే రాజీనామా లేఖ సమర్పించారు. తనను రిలీవ్ చేయాలని సమాచార పౌర సంబంధాలశాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు పదవీ కాలాన్ని పొడిగించాలని ఆయన ప్రభుత్వానికి దరఖాస్తు పంపించడం గమనార్హం.

కడప ఆర్కిటెక్చర్ వర్సిటీ రిజిస్ట్రార్ పదవి నుంచి రిలీవ్ చేయాలని జగన్ బంధువు ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తనను తిరిగి మాతృసంస్థకు పంపాలని వీసీని కోరారు. గతంలో ఈయన కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో బయో టెక్నాలజీ ప్రొఫెసర్‌గా ఉన్నారు. డిప్యుటేషన్‌పై ఆర్కిటెక్చర్ వర్సిటీలో చోటు సంపాదించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆ పోస్టులోకి వెళ్లారని గతంలోనే ఆరోపణలు వచ్చాయి. అయితే డిప్యుటేషన్‌పై ఉన్న వారిని తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రిలీవ్ చేయకూడదని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి.

జగన్ పాలనలో చాలా మంది అధికారులు వైసీపీ కండువా కప్పుకోవడం ఒక్కటే తక్కువన్నట్లుగా వీరవిధేయంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ పెద్దల తప్పుడు నిర్ణయాలన్నిటినీ గుడ్డిగా అమలుచేశారు. అలాగే వైసీపీ రాజకీయ కక్ష సాధింపుల్లో పావులుగా మారి టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధించారు. వారు ఎవరిని చూసుకొని పేట్రేగిపోయారో ఇప్పుడు ఆ జగన్, వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారంలో లేరు. జగన్, మంత్రులు, ఎమ్మెల్యేలు చేతులు దులుపుకుని వెళ్లిపోతే వారి కోసం తప్పులు చేసిన అధికారులు అందరూ ఇప్పుడు మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితి నెలకొంది. దీంతో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సెలవు పెట్టి విదేశాలకు లేదా తమ సొంత రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారు. మరికొందరు తమ పదవులకు రాజీనామాలు చేస్తున్నారు.

టీడీపీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి వేధించి, అరెస్ట్ చేసి జైలుకి పంపించిన ఏపీ సీఐడీ అదనపు డీజీ సంజయ్.. అమెరికా వెళ్లేందుకు వచ్చే నెల 3వరకు సెలవు పెట్టగా సీఎస్ జవహార్ రెడ్డి తొలుత మంజూరు చేశారు. అయితే సంజయ్‌కు నెల రోజులు సెలవు మంజూరు చేస్తూ.. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు ఇచ్చిన ఉత్తర్వులపై తీవ్ర విమర్శలు రావడంతో సంజయ్ సెలవులు రద్దు చేస్తున్నట్లుగా ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో సీఐడీ చీఫ్ సంజయ్ తన సెలవు ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు.

జగన్ ప్రభుత్వం తరపున తప్పుడు కేసులన్నీ వాదించిన అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరామ్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు కొంతమంది ప్రభుత్వ న్యాయవాదులు కూడా రాజీనామాలు చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి మంగళవారమే తన పదవికి రాజీనామా చేశారు. కానీ ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు దానిని ఆమోదించలేదు. ఈ నెల 5 నుంచి 19వరకు సెలవు మంజూరు చేశారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మంగళవారమే తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా లేఖను టీటీడీ ఈవో ధర్మారెడ్డికి పంపించారు.

## విలువైన మా భాగస్వాములను కలిశాం: మోదీ



న్యూఢిల్లీ: ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ సమావేశం పట్ల ప్రధాని నేరంద్ర మోదీ స్పందించారు. ఎంతో విలువైన మా ఎన్డీఏ భాగస్వాములను కలిశాము. జాతీయ పురోభివృద్ధితో పాటు ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడం మా కూటమి లక్ష్యం. 140 కోట్ల మంది దేశ ప్రజల అభ్యున్నతికి పాటుపడడంతో పాటు, వికసిత భారత్ దిశగా కృషి చేస్తామని మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ సమావేశం ఫోటోలను కూడా మోదీ పంచుకున్నారు. బుధవారం జరిగిన ఎన్డీఏ భేటీలో మోదీ, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్, చంద్రబాబు, పవన్ కల్యాణ్, చిరాగ్ పాశ్వాన్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీ రద్దు

### గవర్నర్ నోటిఫికేషన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రిమండలి సిఫార్సు మేరకు అసెంబ్లీని రద్దు చేస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు.
ముఖ్యమంత్రి జగన్ మంగళవారమే రాజీనామా చేయగా గవర్నర్ ఆమోదించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. త్వరలో కొత్త ప్రభుత్వం కొలువు తీరబోతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## తాడేపల్లి సిట్ ఆఫీసు సీజ్

*- ఒక్క కాగితం కూడా బయటకు వెళ్లకుండా కట్టుదిట్టం*

అమరావతి: తాడేపల్లిలోని సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆఫీస్‌ను ఉన్నతాధికారులు సీజ్ చేశారు. ఒక్క కాగితం కూడా బయటకు వెళ్లకుండా పకడ్బందీగా అన్ని విభాగాలను బుధవారం ఉన్నతాధికారులు స్వాధీనంలోకి తీసుకుని తాళాలు వేశారు. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో గతంలో చంద్రబాబును అరెస్టు చేసిన సీఐడీ పోలీసులు సిట్ కార్యాలయంలోనే విచారించారు.

తరువాత ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ కంపెనీ డాక్యుమెంట్లు దగ్ధం చేశారు. సిట్ చీఫ్ కొల్లి రఘురామిరెడ్డి ఆదేశాల మేరకే దగ్ధం చేసినట్లు అప్పట్లో పోలీసులు తెలిపారు. చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించేందుకే తప్పుడు డాక్యుమెంట్లను సిద్ధం చేశారని, అందుకే వాటిని కాల్చేశారని టీడీపీ నేతలు ఆరోపించారు. సిట్ ఆఫీస్ సమీపంలో హెరిటేజ్ డాక్యుమెంట్లు దగ్ధం చేయడంపై అప్పట్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సైతం టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మారుతున్న సమయంలో సిట్




ఆఫీస్‌ను సీజ్ చేయాలని గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. చీఫ్ సెక్రెటరీలు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు, విభాగాధిపతుల కార్యాలయాల్లో డాక్యుమెంట్లను భద్రపరచాలని కూడా గవర్నర్ ఆదేశించారు. గవర్నర్ ఆదేశాల్లో భాగంగానే తాడేపల్లి సీఐడీ సిట్ ఆఫీస్‌కు ఉన్నతాధికారులు తాళాలు వేశారు.

## వైసీపీ గుండా దాడి

### టీడీపీ కార్యకర్త మృతి

దుగ్గిరాల: గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో దారుణం జరిగింది. మంగళవారం వచ్చిన ఎన్నికల ఫలితాల్లో వైసీపీ దారుణంగా ఓడిపోవటంతో తుమ్మపూడి గ్రామంలో ఆ పార్టీ గూండా కమల్ తుమ్మపూడి గ్రామంలో టీడీపీ కార్యకర్త ఖాసీంపై క్రికెట్ బ్యాట్‌తో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఖాసీంను కుటుంబ సభ్యులు మంగళగిరిలోని ఎన్నారై ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. తెలుగుదేశం పార్టీ గెలిచిందన్న సంతోషంతో సంబరాలకు సిద్ధమవుతున్న ఖాసీంపై కమల్ బ్యాట్‌తో దాడి చేశాడని మృతుని బంధువులు తెలిపారు. వైకాపా ఓటమిని తట్టుకోలేక నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని బాధితులు వెల్లడించారు. కమల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బాధితులు హెచ్చరించారు.



చైతన్యరథం

# చంద్రబాబు కష్టాన్ని గుర్తుంచుకునే రికార్డు స్థాయి సీట్లు

**- కూటమి గెలుపుపై జీవీ ఆంజనేయులు హర్షం**



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని గుర్తుంచుకునే ప్రజలు కూటమికి అఖండ విజయం అందించారని తెలుగుదేశం సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యేగా గెలిచిన జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. 2014 నుంచి 2019 వరకు నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో చంద్రబాబు అమరావతి, పోలవరం లాంటి అనేక నిర్మాణాలు పూర్తి చేయడం కోసం అహర్నిశలు కష్టపడ్డారన్నారు. రాత్రింబవళ్లు చంద్రబాబు చేసిన కృషి మనస్సులో ఉండబట్టే ప్రస్తుత ఎన్నికల్లో ఎన్డీయేకి రికార్డుస్థాయి మెజార్టీలతో ప్రజలు 164 సీట్లు అందించారన్నారు. విజయయోత్సవాల్లో భాగంగా బుధవారం వినుకొండ పార్టీ కార్యాలయంలో ఈ మేరకు మాట్లాడిన జీవీ... ఇది పూర్తిగా ప్రజా విజయమన్నారు. దుర్మార్గపు, అవినీతి, అరాచక పాలనకు ఓటుతోనే సమాధి కట్టారని హర్షం వ్యక్తం చేశారు. జగన్ అయిదేళ్లలో కుక్కలు చింపిన విస్తరిలా చేసిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి, అభివృద్ధి పథంలో నడిపించడమే ఇప్పుడు చంద్రబాబు ముందున్న సవాల్‌గా పేర్కొన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల్ని ఆహ్వానించడం, సులభతర వాణిజ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ నంబర్-1 స్థానంలో చంద్రబాబు నిలబెడతారనే విశ్వాసం అందరికీ ఉందన్నారు జీవీ. అదే లక్ష్యంతో తాగునీటి సమస్య నుంచి అన్నీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను అంచెలంచెలుగా అమలు చేసి చంద్రబాబు సుపరిపాలన అందించబోతున్నారన్నారు జీవీ. పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలుగా గెలిచిన వారమంతా ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన ఈ సందర్భంగా మాటిచ్చారు. 30767 ఓట్లతో గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలనే జీవితలక్ష్యమే తనను ముందుకు నడిపించిందనీ స్పష్టం చేశారు. ముగిసిన ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో సహా 3పార్టీల నాయకులు, కార్యకర్తలు కొండంత అండగా నిలబడి ముందుకు నడిపించారన్నారు. ప్రజలు ఆశీస్సులు, దీవెనలు మరచిపోలేనివన్నారు. ఇంటింటికీ సురక్షిత నీరు అందించే లక్ష్యాన్ని భగవంతుడు నెరవేరుస్తాడని, తన ఆశయానికి, సంకల్పానికి భగవంతుడితో పాటు చంద్రబాబు ఆశీస్సులు, అండదండలు ఉంటాయని ఆశిస్తున్నానని అన్నారు. వరికపూడిశెల, గోదావరి-పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయడానికి చంద్రబాబు సహకారం తీసుకుంటానని తెలిపారు. ఎన్ఎస్పీ మైదానంలో టీటీడీ కల్యాణ మండపం, షాదీఖానా, గుర్రం జాషువా గ్రంథాలయం, ఎస్సీ, బీసీ భవనాలతో పాటు పెద్ద స్టేడియం, నంబర్ వన్ పార్కు.. అవన్నీ తన కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. గుట్కాలు, మట్కాలు, గూండాయిజం, రౌడీయిజాన్ని కంటికి కనిపించకుండా చేసి, ప్రజలంతా ప్రశాంతంగా జీవనం సాగించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. నెల రోజుల్లోనే గంజాయి కనిపించకుండా చేస్తానన్నారు జీవీ. ప్రస్తుతానికి ఎలాంటి సంబరాలు, ఊరేగింపులు వద్దన్న జీవీ.. చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత సంబరాలు జరుపుకుందామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ... వినుకొండ నుంచి 5వసారి పోటీ చేయడమే కాక మూడోసారి విజయం సాధించిన జీవీకి వ్యక్తిగతంగా, కూటమి తరఫున ప్రత్యేక అభినందనలు అన్నారు. మూడోసారి గెలిచిన అన్నిరకాల అర్హతలున్న వ్యక్తిగా త్వరలోనే మంత్రి కూడా అవుతారని ఆకాంక్షించారు. వినుకొండ అభివృద్ధికి జీవీ నిర్దుష్ట ప్రణాళికలు తయారు చేశారన్న మక్కెన... శాశ్వత తాగునీటి పథకం, ఘాట్ రోడ్ నిర్మాణం పూర్తి కావాలని కోరుకుంటున్నామన్నా రు. దాంతోబాటే మాస్టర్ ప్రణాళికతో జీవీ వినుకొండను అభివృద్ధి చేస్తారని, తాము కూడా సహకరిస్తామని పేర్కొన్నారు. కచ్చితంగా రాజధాని అమరావతి, పోల వరం ప్రాజెక్టుతో పాటు బొల్లాపల్లి జలాశయం, వరికపూడిశెల ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని తెలిపారు.



వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన నగిరి అనిల్ అనే టీడీపీ కార్యకర్తపై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. గాయపడిన అనిల్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

## సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విజయం

**- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు**



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): గత మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాలు సువర్ణాక్షరాలతో లిఖించదగిన విజయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేనివిధంగా 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 సీట్లను కూటమి కైవసం చేసుకోవడం శుభపరిణామని, ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు ఎంపీగా పుట్ట మహేష్‌ను, చింతలపూడి ఎమ్మెల్యేగా సొంగ రోషన్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలవడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రజల విజయమని ప్రజలందరూ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి స్థానం నుంచి దింపివేయాలనే కసితో ఓట్లేసి ఇంతటి ఘన విజయాన్ని కూటమికి అందించారని శేషు అన్నారు. ఇది మా గెలుపు కంటే ప్రజల గెలుపుగా మేము భావిస్తున్నామని శేషు పేర్కొన్నారు.

మండల పార్టీ అధ్యక్షుడు సాయల సత్యనారాయణ మాట్లాడుతూ... 'ఇంతటి విజయానికి కృషి చేసిన జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మండలంలో దాదాపు 5వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపు తున్నాం. భవిష్యత్తులో ఇదేవిధంగా కలిసిక ట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కృషి చేస్తాం' అని తెలిపారు.

మండల జనసేన అధ్యక్షుడు ఆకుల రాకేష్ మాట్లాడుతూ... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జనసేన ఇరవై ఒక్క స్థానాల్లో పోటీ చేసి నూటికి నూరు శాతం విజయం అందు కుని 21 స్థానాల్లో గెలుపొందడం చరిత్రలో మొదటిసారి జరిగింది. ఎంతటి నమ్మకంతో ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని కచ్చితంగా నిలబెట్టుకుని వారి మన్ననలు పొందే విధంగా ముందుకు సాగుతామని అన్నారు.

## జనసంద్రంగా మారిన వెంకటాపురం

**- అన్ని దారులు వెంకటాపురం వైపే**

**- మాజీ మంత్రి పరిటాల సునీతకు శుభాకాంక్షల తాకిడి**



రాప్తాడు (చైతన్యరథం) : రామగిరి మండలం వెంకటాపురం గ్రామం జన సంద్రంగా మారింది. మాజీ మంత్రి పరిటాల సునీత నాల్గవ సారి విజయం సాధించడంతో ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు జనం పోటెత్తారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలే కాకుండా శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహి తులు, భారీగా తరలివచ్చారు. బీజేపీ, సీపీఐ నాయకు లతో పాటు ఉమ్మడి అనంత పురం జిల్లా, ధర్మవరం, పెనుకొండ నియోజకవర్గాలనుంచి మరియు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి సుమారు 20వేల మందికి పైగా తరలి రావడంతో వెంకటాపురం కిక్కిరిసిపోయి కనిపించింది. రామగిరి మార్గంలో వందలాది వాహనాలు రావడంతో ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ తాకిడి కనిపించింది. కేక్‌లు కట్ చేయడంతోపాటు పెద్ద ఎత్తున పూల హారాలు, శాలువాలు తీసుకొచ్చి సునీతకు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్‌ను సత్కరించారు. ఎక్కడ విన్నా జై పరిటాల జై టీడీపీ అన్న నినాదాలే వినిపించాయి. తమకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ సునీత, శ్రీరామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇలవేల్పు యల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రతి ఒక్కర్నీ తాము గుర్తుంచుకుంటామన్నారు. పార్టీ కోసం చాలా మంది అలుపెరగకుండా పని చేశారని.. వారికి భవిష్యత్ లో తగిన ప్రధాన్యం ఉంటుందన్నారు. మన విజయం తర్వాత గ్రామాల్లో సంబరాలు చేసుకునే సమయంలో సంయమనంతో ఉండాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, కవ్వింపు చర్యలకు పాల్పడినా.. సహనం కోల్పోవద్దన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని.. ఆతర్వాత అంతా కలసి మెలసి ఉండాలని సూచించారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది

**- పార్టీ శ్రేణుల మధ్య విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): 2024 సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీచేసిన తనను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించారు. కనీవిని ఎరుగని రీతిలో 51,160 ఓట్ల భారీ మెజారిటీ ఇచ్చారని దీనికి తానూ జీవితాంతం రుణపడి ఉంటానని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి ఎమ్మెల్యే గళ్ళా మాధవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలు తనకు పెద్ద బాధ్యతను అప్పగించారని, దీనిని తానూ సమర్థవంతంగా నిర్వహించి, ప్రజల ఆకాంక్షాలకు అతీతంగా పాలన నిర్వహిస్తానని గళ్ళా మాధవి హామీనిచ్చారు. తొలుత డివిజన్లల్లో అనేక కాలం నుండి తిష్టవేసి ఉన్న ప్రజల సమస్యలను పరిష్కరించి తీరుతానన్నారు.

# ఖతార్‌లో టీడీపీ విజయోత్సవ సంబరాలు



### భారీగా హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు

ఖతార్ (చైతన్యరథం): ఖతార్ తెలుగుదేశం పార్టీ నాయకుల అధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆపార్టీ నాయకులూ,శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున హాజరై, పార్టీకి ప్రజలు కట్టబెట్టిన ఘనవిజయానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొన్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన పార్టీ అభ్యర్థులకు పేరుపేరునా అభినందనలు తెలియచేశారు. ప్రజలు గడిచిన ఐదేళ్లుగా నరకం చూసారని.. రాక్షసపాలన నుంచి విముక్తి లభించిందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఇచ్చిన ఈతీర్పు దేశానికి తలమాణికమని, పాలకులు.. ప్రజలకు సేవచేయాలికానీ అధికార దుర్వినియోగం కాదని.. అధికారం తలకెక్కితే ఏమిచేస్తారో ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. ఈ ఘనవిజయం తెలుదేశంపార్టీ కార్యకర్తల కఠోర శ్రమఫలం.. వారి త్యాగాలు, అధినేత చంద్రబాబు నిరంతర కృషికి, అలుపెరగని పోరాటానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో చంద్రబాబుకు ప్రజలంతా సహకరించాలని ఆకాంక్షించారు. ప్రవాసులు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని.. విదేశీ ఉద్యోగ కల్పనలలో తమవంతు కృషిచేయాలని పిలుపునిచ్చారు. గడిచిన 5 ఏళ్ళగా పార్టీ గెలుపుకు తమవంతు కృషిచేసిన ప్రవాస నాయకులకు, శ్రేణులకు, తమ ఓటుహక్కును వినియోగించుటకు రాష్ట్రానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి.. పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

# ఐదేళ్ల అరాచకంపై జగన్ చెంప చెల్లుమనిపించేలా ప్రజా తీర్పు

**- కుటుంబసభ్యులతో గెలుపు సంబరాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్ల అరాచకంపై చెంప చెల్లుమనిపించేలా ప్రజలు తీర్పునిచ్చారని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తం చేశారు. చేసిందంతా చేసి ఇప్పుడు ఆ దేవుడికే తెలియాలంటున్న జగన్ నటనలో అపరిచితుడుని మించిపోతున్నారనీ ఎద్దేవా చేశారు. వైసీపీ ఓటమికి కర్త, కర్మ, క్రియ అన్నీ ముమ్మాటికీ సీఎం జగనేనని... సొంత జిల్లాలోనే వైసీపీ కుదేలవడం ప్రజల తిరస్కారానికి త్కారణమన్నారు. అందుకే సీఎం జగన్‌రెడ్డి ఓటమి ఒప్పుకోలు ప్రక టనలోనూ నిజాయతీ కనిపించంద లేదన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని స్థానాలు తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు గెలుచుకోవడంతో శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారని అన్నారు. బుధవారం తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ విజయం ఎంతో ప్రత్యేకమైందని, ఎన్నికలకు ఆరు నెలల ముందే తన గెలుపు ఖాయమైందన్నారు. ఆధిక్యం ఎంత వస్తుందనే ముందు నుంచి ఆలోచించామన్నారు. ఇప్పుడు అది కూడా తేలిపోయిందని 33 వేలకుపైగా మెజార్టీ అందించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఫలితాల అనంతరం అవ్వాతాతలు, అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్ల ప్రేమలు ఏమై పోయాయో అంటూ దొంగనాటకాలాడుతున్న జగన్‌కు నిజంగా ప్రజలకు ఎందుకు నేలకేసి కొట్టారో అర్థం కానంత అమాయకుడా అని ప్రశ్నించారు. చెడుపై ఎప్పటికీ మంచిదే విజయమని ప్రజలు మరోసారి నిరూపించారనన్న ఆయన మోదీ, చంద్రబాబు, పవన్ జట్టు రాష్ట్రంలో సూపర్‌హిట్టు అవుతుం దని తాము మొదట్నుంచీ చెబుతున్నామన్నారు. ఇక ఇప్పుడు ప్రజలు కోరుకున్న మార్పును అందించడమే మా ముందున్న కర్తవ్యమన్నారు. పల్నాడు కొంతకాలంగా కూటమికి నెలకొన్న అనుకూల వాతావరణంతో పాటు 30 ఏళ్లుగా నియోజకవర్గంతో ఉన్న అనుబంధం తనను గెలుపుబాటలో నడిపించిందన్నారు. ఈ అపూర్వ విజయాన్ని అందించిన ప్రజలకు రుణపడి ఉంటానని.. వారికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు.

# కూటమి విజయంతో ప్రపంచవ్యాప్తంగా సంబరాలు

**- పలుదేశాల్లో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేసిన ఎన్ఆర్ఐలు**







అమరావతి (చైతన్యరథం) : సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతల అఖండ విజయంతో ప్రపంచవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. కూటమి విజయదుందుభి మోగించిన సందర్భంగా ఇంగ్లాండ్‌లోని రీడింగ్ పట్టణంలో జరిగిన సంబరాల్లో టీడీపీ ఎన్ ఆర్ఐ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధిలో ముందుకు పోతుందని ఎన్ఆర్ఐలు ఆకాంక్షించారు.

**యూకెలో తెలుగుయువత అధ్వర్యంలో కార్ల ర్యాలీ**

టీడీపీ భారీ విజయాన్ని సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూకెలోని పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. టీడీపీ కూటమి గెలుపును తమ గెలుపుగా విశ్వవ్యాప్తంగా తెలుగువాళ్లు జరుపుకుంటున్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో లండన్‌లో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఘణ విజయం సాధించడంతో మిఠాయిలు పంచుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తెలుగు యువత అధ్వర్యంలో కార్ల ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి టీడీపీ గెలుపును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. జై బాబు... జై జై బాబు... అనే నినాదాలత లండన్ బర్మింగ్ హామ్, కోవెంట్రీ, మాంచెస్టర్, హేమల్ హ్యాంప్ స్టెడ్, అబెర్డీన్, కార్డీఫ్ మొదలగు నగరాలలో సంబరాలు జరుపుకున్నారు.

**గల్ఫ్ దేశాల్లో అంబరాన్ని అంటిన సంబరాలు**

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కూటమి ఘనవిజయంపై ప్రవాసాంధ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గల్ఫ్ దేశాలలోని కార్యాలయాలు, దుకాణాలలో పనిచేసే తెలుగు ప్రవాసీయులందరూ కూడా తమ పనులకు పక్కన పెట్టి ఫలితాలను గమనిస్తూ గడిపారు. ఫలితాలు వెల్లడవుతున్న క్రమంలోనే కువైత్‌లో అనేక చోట్ల పార్టీ అభిమానులు కేకులు కట్ చేస్తూ, విందు సంబరాలను జరుపుకొన్నారు. గల్ఫ్ దేశాల నుండి ఎన్నికల ప్రచారం, ఓటింగుకు వెళ్ళిన వారిలో సింహభాగం తెలుగుదేశం పార్టీ అభిమానులుండగా వారిలో అత్యధికులు ఫలితాలు చూస్తూ ఆనందభాష్పాలు రాల్చారు. ఈ ఐదేళ్ల జగన్ అరాచక పాలన అంతం అయిందని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు ఘన విజయాన్ని ఖండాంతరాలలో ఉన్న టీడీపీ అభిమానులు కేక్‌కట్ చేసివారి అభిమానాన్ని ఆనందాన్ని పంచుకున్నారు.

## విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపిన మన్నవ





గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన గల్లా మాధవి, నరసరావుపేట నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన చదలవాడ అరవిందబాబును టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. తమ గెలుపు కోసం కృషి చేసిన మోహనకృష్ణకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



ట్రైకున్ సెంటర్ జంక్షన్ వద్ద ఎంవీవీ బిల్డింగ్ ఎదురుగా మూసివేసిన రోడ్డు ను టీడీపీ నగర అధ్యక్షుడు గండి బాబ్జి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో రెండు, మూడు స్థాపర్లను తొలగించారు.

# నంబర్ గేమ్ రాజకీయాల్లో భాగమే : ప్రధాని మోదీ



ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. "ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్టంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు (ప్రతిపక్షాలను ఉద్దేశిస్తూ) కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది.

ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ" అని ప్రధాని అన్నారు. అందుకు కూటమి కట్టుబడి ఉంది. "కొందరు 10 గంటలు పనిచేస్తే... నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే... నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉంది" అని మోదీ పేర్కొన్నారు.

సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో పేలవ ప్రదర్శన

### - డిప్యూటీ సీఎం పదవికి ఫడ్నవీస్ రాజీనామా



ముంబై : మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను బుధవారం ఆయన బీజేపీ అగ్ర నాయకత్వాన్ని పంపారు. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనుకున్న ఫలితాలు సాధించలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో డిప్యూటీ సీఎం పదవి నుంచి తనను తప్పించాలని పార్టీకి విజ్ఞప్తి చేశారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తనకు అప్పగించాలని తన రాజీనామా లేఖలో పార్టీ అగ్రనాయకత్వాన్ని కోరారు. ముంబైలో ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావాన్‌కులే అధ్యక్షతన ఆ పార్టీ నేతలు సమావేశమయ్యారు. ఆ క్రమంలో ఈ ఎన్నికల్లో బీజేపీ అతి తక్కువ సీట్లు గెలుచుకుంది... అలాగే ఓటింగ్ శాతం కూడా భారీగా తగ్గింది... ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 23 స్థానాల్లో విజయం సాధించింది. కానీ ఈ సారి అంతకు మించి సీట్లు గెలుచుకోక పోగా 14 సీట్లకు ఎందుకు కోత పడిందనే అంశాలపై ఈ సమావేశంలో వాడి వేడిగా చర్చ జరిగింది. అదీకాక ఈ ఏడాది నవంబర్ తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో తనను డిప్యూటీ సీఎం పదవి నుంచి తప్పించాలంటూ పార్టీ అగ్రనాయకత్వానికి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రాజీనామా లేఖ పంపారు. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ 9 స్థానాల్లో నెగ్గింది. ఇక కాంగ్రెస్ పార్టీ 13 స్థానాల్లో, శివసేన ఉద్ధవ్ ఠాక్రే 9 స్థానాల్లో, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ 8 స్థానాల్లో గెలిచింది. అయితే 2019 లోక్ సభ ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో బీజేపీ 23 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే.

## ఈశాన్య రాష్ట్రాలను వణికిస్తున్న వర్షాలు

### - 25 మంది మృతి



అసోం : రెమాల్ తుపాన్ కారణంగా భారీ వర్షాలు, వరదలతో ఈశాన్యంలోని పలు రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఆ క్రమంలో అసోంలో కురిసిన భారీ వర్షాలకు, వరదలకు మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. కాఛ్రా జిల్లాలో అయిదుగురు నీటి మునిగి మరణించారు. అలాగే నాగవ్ జిల్లాలో మహిళ మృతి చెందింది. ఈ మేరకు ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ బుధవారం వెల్లడించింది. ఈ వరదల వల్ల 10 జిల్లాల్లోని మొత్తం 4.23 లక్షల మంది ప్రజలు రాశ్రయులయ్యారని తెలిపింది. అలాగే 453 గ్రామాలు ప్రస్తుతం నీటి మునిగి ఉన్నాయని వివరించింది. ఇక ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బ్రహ్మపుత్ర, కొపిలి, కుషియారా నదులు పొంగి ప్రవహిస్తున్నాయని పేర్కొంది. దీంతో ఆ యా నదీ పరివాహక ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. మరోవైపు ఈ వర్షాలు, వరదలతో తీవ్ర ఆస్తి నష్టం సంభవించిందని వెల్లడించింది. అయితే సహాయక పునరావాస చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది.

## లోక్‌సభలో తగ్గిన మహిళల ప్రాతినిధ్యం

### - 2019లో 79 మంది విజయం

### - ఈసారి 30 మందికే పరిమితం



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో గతంలో కంటే ఈసారి తక్కువ మంది మహిళా అభ్యర్థులు గెలిచారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళలు పోటీ చేశారు. అయితే 2019లో 79 మంది మహిళా అభ్యర్థులు విజయం సాధించగా ఈసారి కేవలం 30 మందికిపైగా మాత్రమే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి స్థానం బీజేపీ అభ్యర్థిగా తొలిసారి పోటీ చేసిన నటి నుంచి రాజకీయ నాయకురాలిగా మారిన కంగనా రనౌత్, కాంగ్రెస్ నాయకుడు విక్రమాదిత్య సింగ్‌పై 74,755 ఓట్లతో గెలుపొందారు.

కాగా, ఉత్తరప్రదేశ్‌లోని మధుర నుంచి సీనియర్ నటి, ప్రస్తుత బీజేపీ ఎంపీ హేమా మాలిని 5.1 లక్షల ఓట్లతో తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ భార్య, మెయిన్‌పురి ప్రస్తుత ఎంపీ డింపుల్ యాదవ్ తన ప్రత్యర్థి బీజేపీకి చెందిన జయవీర్ సింగ్‌పై 2,21,639 ఓట్ల తేడాతో విజయం సాధించారు. సమాజ్‌వాదీ పార్టీ మఛ్లిషహర్‌కు చెందిన 25 ఏళ్ల అభ్యర్థి ప్రియా సరోజ్, కైరానా స్థానానికి చెందిన 29 ఏళ్ల ఇక్రా చౌదరి విజయం సాధించిన మహిళల్లో అతి పిన్న వయస్కులు.

మరోవైపు బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిషా భారతి పాటలీపుత్ర నుంచి ప్రస్తుత ఎంపీ, కేంద్ర మంత్రి రామ్ కృపాల్ యాదవ్‌పై 85,174 ఓట్ల తేడాతో గెలుపొందారు. పశ్చిమ బెంగాల్‌లోని కృష్ణానగర్ స్థానంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి మహువా మొయిత్రా 56,705 ఓట్లతో గెలుపొందారు. డీఎంకే అభ్యర్థి కనిమొళి కరుణానిధి 5,40,729 ఓట్లు సాధించి తూత్తుక్కుడి స్థానాన్ని నిలబెట్టుకున్నారు. హర్యానాలోని సిర్సా లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్‌కు చెందిన కుమారి సెల్జా 2.5 లక్షల ఓట్లతో గెలుపొందగా, బీజేపీ అగ్ర నాయకురాలైన దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ ఢిల్లీ నియోజకవర్గంలో 78,370 ఓట్లతో విజయం సాధించారు.

## యూపీ ఎన్నికల్లో యువ ప్రభంజనం..

### అందరూ విద్యావంతులే..!



లక్నో : ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో నవశకం మొదలైంది. ఆ రాష్ట్ర ప్రజలు వృద్ధ నాయకులకు స్వస్తి పలికి, యువతను గెలిపించుకున్నారు. గెలిచిన యువతలో అత్యధికులు విద్యావంతులు, ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేవారు ఉన్నారు. యూపీ అభివృద్ధే తమ లక్ష్యమని గెలుపొందిన యువ నాయకులు చెబుతున్నారు.

**పుష్పేంద్ర సరోజ్..**

పుష్పేంద్ర సరోజ్.. ఈయన వయసు కేవలం 25 ఏండ్లు మాత్రమే. లోక్‌సభలో యంగెస్ట్ మెంబర్ కూడా. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్సిటీ నుంచి అకౌంటింగ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ అందుకున్నారు. సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై కౌశంబి నియోజకవర్గం నుంచి పోటీ చేసి 1.03 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సరోజ్ చేతిలో బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ ఓడిపోయారు. పుష్పేంద్ర తండ్రి ఇంద్రజిత్ సరోజ్ యూపీ అసెంబ్లీ ఎమ్మెల్యే. నా నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి సారిస్తానని పుష్పేంద్ర సరోజ్ స్పష్టం చేశారు.

**ఇక్రా హసన్..**

ఇక్రా హసన్.. ఈమె వయసు 27 ఏండ్లు. కైరానా నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై గెలుపొందారు. లండన్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ లా కోర్సు పూర్తి చేసి పీజీ పట్టా పుచ్చుకున్నారు. నా నియోజకవర్గం అభివృద్ధితో పాటు మహిళా సాధికారత కోసం కృషి చేస్తానని ఇక్రా చెప్పారు. వెనుకబడిన తరగతుల్లోని వారి కోసం మెరుగైన విద్యను అందించడమే నా లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.

**ప్రియా సరోజ్..**

ప్రియా సరోజ్.. ఈమె వయసు 25 ఏండ్లు. సుప్రీం కోర్టు లాయర్‌గా పని చేస్తున్నారు. మఛ్లిషహర్ నియోజకవర్గం నుంచి సమాజ్‌వాదీ పార్టీ టికెట్‌పై 35,850 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మాజీ ఎంపీ తుఫానీ సరోజ్ కుమార్తెనే ప్రియా సరోజ్.

**ఆనంద్ గోండ్..**

ఆనంద్ గోండ్.. పీహెచ్‌డీ పట్టా పుచ్చుకున్నారు. ఎంబీఏ డిగ్రీ కలిగి ఉన్నారు. బీజేపీ తరపున బహ్రైచ్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి 64,227 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**ఉజ్వల్ రమణ్ సింగ్..**

ఉజ్వల్ రమణ్ సింగ్.. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ లా స్కూల్‌లో న్యాయవిద్య చదివారు. అలహాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసి 58,795 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**శశాంక్ మణి త్రిపాఠి..**

శశాంక్ మణి త్రిపాఠి.. ఐఐటీ ఢిల్లీ నుంచి బీటెక్ పూర్తి చేశారు. ఐఎండీ ల్యావ్‌సనే నుంచి ఎంబీఏ డిగ్రీ అందుకున్నారు. డియోరియా నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్‌పై 34,842 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

# ప్రధాని మోదీకి పలువురు దేశాధినేతల శుభాకాంక్షలు



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రపంచవ్యాప్తంగా పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత ప్రజల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తంచేశారు. మోదీ నేతృత్వంలోని భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా 240 స్థానాల్లో గెలిచింది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 272 సీట్లను సాధించింది. ఈ నేపథ్యంలో తెదేపా, జేడీయూ సహా ఇతర మిత్రపక్షాలతో కలిసి కేంద్రంలో భాజపా మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమైంది.

'భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోదీ, భాజపా, ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం"

**– మహమ్మద్ ముయిజ్జు, మాల్దీవుల అధ్యక్షుడు**

"ఎన్నికల విజయంపై మోదీకి అభినందనలు. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీకు శుభాకాంక్షలు. ఇటలీ, భారత్ బంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. ఇరు దేశాలు, ప్రజల శ్రేయస్సు కోసం సహకారంతో ముందుకెళ్తాం"

**– జార్జియా మెలోనీ, ఇటలీ అధ్యక్షురాలు**

'భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో సాధించిన పురోగతి, శ్రేయస్సుపై ప్రజలు విశ్వాసముంచారు. పొరుగుదేశంగా భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు శ్రీలంక ఎదురుచూస్తోంది

**– రణిల్ విక్రమ సింఘే, శ్రీలంక అధ్యక్షుడు**

'మూడోసారి చరిత్రాత్మక విజయం సాధించినందుకు ప్రధాని మోదీకి అభినందనలు. మీ నాయకత్వంలో అతిపెద్ద ప్రజాస్వామ్యం అద్భుతమైన పురోగతిని సాధిస్తూనే ఉంటుంది. మారిషస్ – భారత్ ప్రత్యేక సంబంధాలు చిరకాలం కొనసాగాలి"

**– ప్రవింద్ కుమార్, మారిషస్ ప్రధాని**

'లోక్‌సభ ఎన్నికల్లో భాజపా, ఎన్డీయే వరుసగా మూడోసారి విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి అభినందనలు. భారత ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య కసరత్తు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తున్నాం"

**– ప్రచండ, నేపాల్ ప్రధాని**

'చరిత్రాత్మకంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన నా మిత్రుడు ప్రధాని నరేంద్రమోదీ, ఎన్డీయేకి శుభాకాంక్షలు. ఉన్నత శిఖరాలకు ఎదుగుతున్న భారత్‌తో కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం"

**– టరింగ్ తోబ్గే, భూటాన్ ప్రధాని**

## మోదీ హ్యాట్రిక్ విజయంపై విదేశీ మీడియా స్పందన

ఢిల్లీ: భారత్‌లో సార్వత్రిక ఎన్నికలపై ఈసారి అంతర్జాతీయ మీడియా ప్రధానంగా దృష్టి సారించిన విషయం తెలిసిందే. వేగంగా ఆర్థిక వృద్ధి, అనేక అంశాలపై అంతర్జాతీయ వేదికపై తన గళాన్ని బలంగా వినిపించడం, సంక్షోభాల వేళ వేగంగా స్పందించడం వంటి చర్యలతో భారత్ చురుకుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడి ఎన్నికల సరళిని ఆసక్తిగా పరిశీలించిన అంతర్జాతీయ మీడియా... ఫలితాలపై స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా స్పష్టమైన ఆధిక్యం సాధించనప్పటికీ... ప్రధాని మోదీ మూడోసారి అధికారాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మీడియా సంస్థ 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' కథనం పేర్కొంది. మోదీ ప్రభంజనానికి బ్రేకులు పడ్డాయని న్యూయార్క్ టైమ్స్ ఆ అభిప్రాయపడింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మోదీని, ఆయన పార్టీని షాక్‌కు గురిచేశాయని సీఎన్ఎన్ పేర్కొంది. ఈ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీని సాధించలేకపోయారని తన కథనంలో విశ్లేషించింది. వాషింగ్టన్ పోస్టు కూడా ఈ తరహాలోనే స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ మెజార్టీ కోల్పోయారని బ్రిటన్ మీడియా సంస్థ 'ది గార్డియన్' అభిప్రాయపడింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు చేపట్టాల్సి ఉంటుందని తెలిపింది. తాజా ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆశ్చర్యకరమైన ఫలితాలను మిగిల్చాయని జర్మన్ దై పత్రిక 'డీడబ్ల్యూ' పేర్కొంది. ఈ ఎన్నికల్లో భాజపా స్పష్టమైన మెజార్టీ సాధించలేకపోయిందని పేర్కొంది. మోదీకి మిత్రపక్షాల అవసరం వచ్చిందంటూ రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందని ప్రస్తావించింది. లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ప్రాంతీయ పార్టీలతో కలిసి నడవాల్సి ఉంటుందని పాకిస్థాన్ పత్రిక 'డాన్' పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ మార్కును దాటలేక పోయినప్పటికీ మూడోసారి అధికారంలో కొనసాగడానికి మోదీ సిద్ధమయ్యారని జియో టీవీ అభిప్రాయపడింది.

# వయనాడా? రాయబరేలీనా?

**రాహుల్ నిర్ణయంపై ఉత్కంఠ**



ఢిల్లీ: ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన కాంగ్రెస్... అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ... వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారా? లేక అపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా? అనే విషయంపై ఆసక్తి నెలకొంది. 'వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వుడ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వుడ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటంతోపాటు... జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్... కల్పెట్టాలో ఏప్రిల్ 6న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో... ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ... వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు.

### కంచుకోటలో ప్రియాంకా...?

రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో బరిలో దిగిన రాహుల్, భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యూహంతోనే ఆమెను సార్వత్రిక ఎన్నికల్లో వేరే చోట నుంచి బరిలో దింపలేదనే వాదనా ఉంది. ఇదే విషయాన్ని ఎన్నికలకు ముందు పరోక్షంగా ప్రస్తావించిన ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రియాంక దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ మోదీ అసత్యాలను ఎండగడుతున్నందునే ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉంచలేదని అన్నారు. ఎక్కడైనా ఉప ఎన్నిక ద్వారా ఆమె పార్లమెంటుకు వెళ్లవచ్చని జోస్యం చెప్పడం చూస్తుంటే అది రాయ్‌బరేలీ కావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# కేజ్రీవాల్‌కు బెయిల్ నిరాకరణ



ఢిల్లీ : సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టులో చుక్కెదురైంది. ఢిల్లీ లిక్కర్ కేసులో తిహార్ జైలులో ఉన్న తనకు వైద్య పరీక్షల నిమిత్తం 7 రోజుల పాటు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. జైలులోనే వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కోర్టు ఆదేశించింది. దీంతో ఆయన జైలులోనే ఉండాల్సి ఉంటుంది. మరోవైపు.. కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని జూన్ 19వ తేదీ వరకు పొడిగించడం జరిగింది. కాగా.. లోక్‌సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10వ తేదీన మధ్యంతర బెయిల్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే.. కేవలం జూన్ 1వ తేదీ వరకు మాత్రమే ఉపశమనం కల్పించింది. కేజ్రీవాల్ టీమ్ మాత్రం జులై వరకు.. అంటే ఎన్నికలు ముగిసి, కొత్త ప్రభుత్వం ఏర్పడేదాకా బెయిల్ ఇవ్వాలని కోరింది. అందుకు కోర్టు నిరాకరిస్తూ. బెయిల్ పొడిగించాలా? వద్దా? అనే అభ్యర్థనలపై తర్వాత విచారిస్తామని కోర్టు తెలిపింది. చివరికి తన బెయిల్ గడువు ముగియడంతో.. ఆదివారం కేజ్రీవాల్ తిహార్ జైలు అధికారుల ముందు లొంగిపోయారు. తొలుత ఆయన ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మహాత్మా గాంధీకి నివాళులు అర్పించేందుకు రాజ్‌ఘాట్‌కు వెళ్లారు. ఆ తర్వాత హనుమాన్ మందిర్‌కి వెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు. అనంతరం ఆప్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన ఆయన.. అక్కడి నుంచి తిహార్ జైలుకి వెళ్లారు. అసలే లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఏడు స్థానాల్లో కోల్పోయిన బాధలో ఉన్న ఆప్‌కి.. ఇప్పుడు కేజ్రీవాల్‌కు మధ్యంతరం బెయిల్ మంజూరు కాకపోవడం మరింత కుంగిపోయేలా చేసింది.



# లెబనాన్‌లో కాల్పుల కలకలం

## అమెరికా ఎంబసీలోకి చొరబడి ఇష్టానుసారం దాడులు

బీరుట్. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం వద్ద కాల్పుల చోటుచేసుకున్నాయి. స్థానిక కాలమానం ప్రకారం బుధవారం ఉదయం 8.80 గంటలకు అమెరికా దౌత్యకార్యాలయం వద్దకు ఓ వ్యక్తి తుపాకీతో వచ్చాడు. ఎంబసీ సమీపంలో విచ్చలవిడిగా కాల్పులకు తెగబడ్డాడు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకున్నారు. ఈ ఘటనలో ఎంబసీ సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు 'ఎక్స్' (ట్విటర్) వేదికగా వెల్లడించారు. ఇదీ చదవండి: మోదీ హ్యాట్రిక్... విదేశీ మీడియా ఎలా స్పందించిందంటే. అతడిని అరెస్టు చేసిన పోలీసులు నిందితుడిని సిరియాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడు కాల్పులు జరపడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై అధికారులు దర్యాప్త చేపట్టారు. ఎంబసీ వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.